# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం - 11 - ఆగస్టు - 2026 : పేజీలు 12


## దేశం కోసం ప్రాణం అర్పించిన అమర జవాన్ మురళీ నాయక్

○ వీరుడి త్యాగం...భావితరాలకు స్ఫూర్తిదాయకం ○ శిల్పారామంలో అమర జవాన్ విగ్రహావిష్కరణ



**పుట్టపర్తి, ఆగస్టు 10 మనంన్యూస్ :**
దేశ సరిహద్దుల రక్షణలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రాణత్యాగం చేసిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన అమర జవాన్ మురళీ నాయక్ సేవలను జిల్లా ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు.పుట్టపర్తి శిల్పారామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమర జవాన్ మురళీ నాయక్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దేశ రక్షణే ధ్యేయంగా.. అత్యున్నత త్యాగం 2025 మే 9న జమ్మూ కాశ్మీర్ సరిహద్దులోని నియంత్రణ రేఖ వద్ద పాకిస్థాన్ బలగాలు జరిపిన కాల్పులను ధైర్యంగా ఎదుర్కొంటూ మురళీ నాయక్ మాతృభూమి రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించారు. చిన్న వయస్సులోనే దేశం కోసం ఆయన చేసిన అత్యున్నత త్యాగం చిరస్మరణీయమని కలెక్టర్ పేర్కొన్నారు.మురళీ నాయక్ చూపిన దేశభక్తి, ధైర్యసాహసాలు, కర్తవ్యనిష్ఠ జిల్లా యువతకు, రాబోయే తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం సైనికులు చేస్తున్న సేవల వల్లే ప్రజలంతా ప్రశాంతంగా జీవించగలుగుతున్నారని ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు.అమర జవాన్ కుటుంబానికి ప్రభుత్వం అండగాదేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అమర వీరుడి త్యాగాన్ని స్మరించుకుంటూ





మిగతా 2లో

## ఆర్ఓ నాయక్ కేరాఫ్ కలెక్షన్




- ✦ జూనియర్ కాలేజీ వ్యవస్థకు నాశనం చేస్తున్నారంటూ ఆరోపణ
- ✦ పీజీఆర్ఎస్‌లో డిఆర్ఓకు ఎన్టీఎఫ్ నాయకుడు ఫిర్యాదు
- ✦ విచారించి చర్యలు తీసుకోవాలని ఆర్‌జెడికి డిఆర్ఓ సూచన

**అనంతపురం, ఆగస్టు 10 మనంన్యూస్:**
అనంతపురం జిల్లా విద్యావ్యవస్థలో ఆర్ఐఓ నాయక్ కేరాఫ్ కలెక్షన్లకు మారుపేరుగా మారిపోయాడని, అనధికారిక కళాశాలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ నిబంధనల విరుద్ధంగా నడిచే వాటిని ప్రోత్సహిస్తూ విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నారంటూ ఎన్టిఎఫ్ నేతలు ఆరోపించారు. జూనియర్ కళాశాలవిద్యావ్యవస్థలో అత్యంత అవినీతికి పాల్పడుతున్న ఆర్ఐఓపై తక్షణం చర్యలు తీసుకోవాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్‌రాష్ట్ర కార్యదర్శి గుజ్జల లక్ష్మణ్ కుమార్ తెలియజేశారు. సోమవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్ఐఓ తీరును తప్పుపడుతూవిద్యా వ్యవస్థకు చేస్తున్న నష్టాన్ని స్పష్టమైన ఆధారాలతో అక్కడి ఉన్నతాధికారులకు వివరించారు.జిల్లాలోఅనధికారిక జూనియర్ కళాశాలలను ప్రోత్సహించడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటున్న కళాశాల వద్ద కాసులతో కమిట్మెంట్ పనులు చేపడుతున్నారని ఘాటుగా విమర్శించారు. డబ్బే పరమావధిగా పలు జూనియర్ కళాశాలలు అధిక ఫీజులు పైపై ఫీజుల కోసం విద్యా ర్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారని , అన్ని తెలిసినా విద్యార్థి నేతలు ఒకవైపు ఆందోళన చేస్తున్నతమకేమీ పట్టనట్లుగా నెల వారీగావస్తే చాలు అన్నట్లుగా ఆర్ఐఓ తీరు తయారైందని, ఆర్ఐఓ పలు జూనియర్ కళాశాలతో చేసు కున్న ఒప్పందం కారణంగానే యదేచ్ఛగా నిబంధనలు అతిక్రమించి కొన్ని కళాశాలలు, మరి కొన్ని ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహణ చేపడుతున్నాయని స్పష్టంగా తెలియజేశారు. అందుకు స్పందించిన జిల్లా రెవెన్యూ అధికారి మలోల,ఆ ఆర్ఐఓ పై విచారించి చర్యలు తీసుకోవాలని

మిగతా 2లో

### పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో

## అధికారులు నిర్లక్ష్యం చేయరాదు




- అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి
- రీ ఓపెన్‌కి తావు లేకుండా అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- పిజిఆర్ఎస్‌లో స్వీకరించిన 622 దరఖాస్తులు
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 10 మనం న్యూస్ :**
పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని జిల్లాకలెక్టర్ ఓ.ఆనందు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని రెవిన్యూ భవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్వీకరించారు. కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్,వెంకటనారా యణ, కిరణ్మయి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో వేగవంతంగా అర్జీలు పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే ప్రతి అర్జీ ప్రజల నమ్మకానికి నిదర్శనమని, అందుచేత వాటిని అత్యంత ప్రాధాన్యంతో, నాణ్యతతో, నిర్ణీత వ్యవధిలో పరిష్కరించడం అధికారులు తమ బాధ్యతగా భావించాలని సూచించారు. రీఓపెన్ అయిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ అర్జీలను నిరంతర ప్రక్రియగా తీసుకోవాలని, ప్రతి దరఖాస్తు ప్రగతి దశను అధికారులు స్వయంగా పర్యవేక్షించి ఆలస్యానికి తావు లేకుండా చూడాలని చూడాలన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతి విజ్ఞప్తిని సకాలంలో పరిష్కరించడం ద్వారా ప్రజలకు అధికారులపై నమ్మకం కలుగుతుందని ప్రతి అధికారి అర్జీదారుల సమస్యను బాధ్యతతో పరిష్కరించాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. పరిష్కరించలేని సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వసతి గృహాల సంక్షేమ అధికారులకు సూచించారు.వసతి గృహాలలో ముఖ్యంగా పారిశుద్ధ్యం, విద్యార్థుల ఆరోగ్యం, త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం ఇవ్వాల న్నారు. ఈసారి ప్రతి విద్యార్థి పదవ తరగతిలో మంచిమార్కులతో పాసయ్యేవిధంగా చూడాలన్నారు. హెచ్.ఎన్.ఎస్.ఎస్‌హెచ్ఎల్‌సి ద్వారా వచ్చే నీరు కేవలం త్రాగునీటికే ఉపయోగించాలని ఎట్టి పరిస్థితుల్లో పంపింగ్ ద్వారా నీటిని ఇతర అవసరాలకు ఉపయోగించరాదన్నారు .అలాగే కెనాల్స్ లో ఏవైనా మరమ్మత్తులు ఉంటే ఆ పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 622 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ సమస్యలన్నీ పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## తాడిపత్రిలో వైఎస్ఆర్సిపి ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

- శాంతియుతంగా ర్యాలీ చేబడితే పోలీసులు అడ్డుకుంటున్నారని మండిపడ్డ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు
- పోలీసులకు, వైఎస్ఆర్సిపి కార్యకర్తల మధ్య తోపులాట
- తాడిపత్రిలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఏమి చేయాలనుకున్నా పోలీసులంచలు విధిస్తున్నారని మండిపడ్డారు పెద్దారెడ్డి
- తాడిపత్రికి బయలుదేరిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డిలను అడ్డుకున్న పోలీసులు
- ముచ్చుకోట వద్ద పోలీసులను నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించిన నాయకులు



**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 10 మనంన్యూస్ :**
మెగా డీఎస్సీ నియామకాల్లో అడగడుగునా నిబంధనలు ఉల్లంఘించారని వైఎస్ఆర్సిపి పోరుబాటపట్టినవిషయం తెలిసింది. అందులో భాగంగానే సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినియోజకవర్గంలోనూర్యాలీ కార్యక్రమాలు చేపట్టాలని ఆ పార్టీ నిర్ణయించింది. తాడి పత్రిలో కూడా ర్యాలీ కార్యక్రమంచేయాలని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సిద్ధపడ్డారు. ర్యాలీ కార్యక్రమం చేయకూడదు అంటూ తాడిపత్రిలో



మిగతా 2లో

# దేశం కోసం ప్రాణం అర్పించిన అమర జవాన్ మురళీ నాయక్

ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుడికి ఘన మైన గౌరవం దక్కిం దన్నారు. మురళీనాయక్.. చిర స్మరణీయ వీరగాథ కల్లితండా బిడ్డగా పుట్టి.. భారత సైనికుడిగా దేశ సరిహద్దుల్లో సేవలం దించి.. మాతృభూమి రక్షణలో అమ రుడైన మురళీ నాయక్ త్యాగం శ్రీ సత్యసాయి జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన విగ్రహం యువతలో దేశభక్తి స్ఫూర్తిని నింపేలా నిలవనుంది.

# ఆర్ ఓ నాయక్ కేరాఫ్ కలెక్షన్

ఆర్జెడికి సూచించారు. గుజ్జల లక్ష్మణ్ ఫిర్యాదుతో విద్యాశాఖలోని ఆర్ఐఓకి ఒకరకంగాగొంతులోగులక్కాయపడినట్లుగా మారిందని విద్యాశాఖలోని మరి కొందరుఅభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.ఆర్జెడి స్థాయి అధికారి నిష్పక్షపాతంగా విచారణ జరిగితే ఆర్ఐఓఅవినీతి స్పష్టంగా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని, తద్వారాచర్యలు కూడా తీసుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేసిన వారిలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల లక్ష్మణ్ కుమార్ తో పాటు మరికొందరు ఎన్టీఎఫ్ నేతలు ఉన్నారు.

# తాడిపత్రిలో వైఎస్ఆర్సిపి ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

పోలీ సులు ఆంక్షలు విధించారు. ససేమిరా ర్యాలీ చేయాలని ఇంటి నుంచి బయలుదేరిన పెద్దారెడ్డిని పోలీసులు యధావిధిగా అడ్డుకున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలోశాంతియుతంగార్యాలీ చేస్తుంటే కూటమి ప్రభుత్వం ఆంక్షలు విధించడం ఏంటని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఆందోళనకు సిద్ధపడ్డారు. అడ్డుకున్న పోలీసులకు కార్యకర్తలకు తోపులాట జరిగింది. డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్ఆర్సిపి డిమాండ్ చేస్తుంటే కూటమి ప్రభుత్వం అనగదొక్కాలని చూస్తోందని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పోలీసులపై మండిపడ్డారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వం ఆందోళన ను అనగదొక్కలని చూస్తోందని దుయ్యబట్టారు. తాడి పత్రి లో వైఎస్ఆర్సిపి ఏ కార్యక్రమం చేపట్టిన పోలీసులు అడ్డుకోవడం పరిపాటిగా మారిందని పెద్దారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.తాడపత్రికి వెళ్లకుండామాజీమంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని అడ్డుకున్న పోలీసులు : వైఎస్ఆర్సిపి రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ర్యాలీ కార్యక్రమానికి హాజరు కావడానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి సోమవారం తాడిపత్రికి బయలుదేరారు. సమాచారం అందుకున్న పోలీసులు ముచ్చుకోట వద్ద వారిని అడ్డుకున్నారు. తాడపత్రి లో ఆందోళన కార్యక్రమం చేయకూడదంటూ ఆంక్షలు ఉన్నా కూడా మీరు ఎందుకు వెళతారని పోలీసులు నాయకుల వాహనాలను ఆపేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ర్యాలీ చేపట్టిన వారిని ఈ విధంగా అడ్డుకోవడం సమంజసంగా లేదంటే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంతవెంకట్రామిరెడ్డి ప్రశ్నించారు. ఏది ఏమైనా తాడిపత్రి లోకి వెళ్లడానికి వీలు లేదంటే పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల ఆంక్షలను నిరసిస్తూవారురోడ్డుపై బైఠాయించారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అసహనంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, అనంత వెంకట్రామిరెడ్డిని అక్కడి నుంచి అనంతపురం తీసుకువెళ్లారు.

# లేపాక్షిలో దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు

– ఐదుగురు నిందితుల అరెస్ట్.. రూ.4,200 నగదు, మొబైల్ ఫోన్, రెండు బైక్‌లు స్వాధీనం



**లేపాక్షి,ఆగస్టు 10,మనం న్యూస్:** లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దోపిడీ ఘటనను పోలీసులు ఛేదించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి బాధితుడి నుంచి లాక్కెళ్లిన రూ.4,200 నగదు, ౠరూ ౡ79 మొబైల్ ఫోన్‌తో పాటు నేరానికి ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు హిందూపురం డీఎస్పీ కె.వి. మహేష్ పర్యవేక్షణలో, హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ ఆధ్వర్యంలో లేపాక్షి ఎస్.నరేంద్ర, సిబ్బంది దర్యాప్తు చేపట్టారు.ఈ నెల 25న రాత్రి సిరివరం–మనేంపల్లి చెరువు మార్గంలో సిరివరం గ్రామానికి చెందిన షామీర్‌ను అడ్డగించిన నిందితులు దాడి చేసి బెదిరించి అతని వద్ద ఉన్న రూ.4,200 నగదు, 79 మొబైల్ ఫోన్‌ను బలవంతంగా లాక్కెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.దర్యాప్తులో భాగంగా నిఘా పెట్టిన పోలీసులు సోమవారం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నగదు,మొబైల్ ఫోన్‌తోపాటు ద్విచక్ర వాహనాలను స్వాధీనంచేసుకున్నారు.అరెస్టైన వారిలో కుళ్ళన్న గారి ఆదినారాయణ (19), సింహాద్రి (19), మంజునాథ్ (21), రాజేషా (26), త్రినేష్ (21) ఉన్నారు. వీరిలో ఇద్దరు లేపాక్షి మండలానికి చెందినవారు కాగా, మిగిలిన వారు కర్ణాటక రాష్ట్రానికి చెందినవారు.మద్యం సేవించడం, జల్సాలకు అలవాటు పడిడబ్బుల కోసంఒంటరిగా వెళ్లే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసి నగదు, విలువైన వస్తువులు దోచుకునే విధంగా నిందితులు నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి కేసు దర్యాప్తును పోలీసులు కొనసాగిస్తున్నారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో పెనుకొండలో జైల్ భరో

కార్మికులు, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**పెనుకొండ, ఆగస్టు 10 మనంన్యూస్ :** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, చేనేత కార్మికులు, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, చేనేత కార్మిక సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పెనుకొండ పట్టణంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు.సీఐటీయూ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎస్కేడీ సర్కిల్, దర్గా సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకుంది. అక్కడ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ కార్యాలయమైన పోస్టాఫీసు వద్ద నిరసన చేపట్టి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ నాయకులు ఓబులు మాట్లాడుతూ స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు పంట ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకునే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించి, రోజుకు రూ.600 కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యుత్, ఆర్టీసీ, మున్సి పాలిటీల్లో ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయాలని కోరారు.ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని, జిల్లాలోని 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పశువుల కోసం గడ్డి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపాలిటీల్లో చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, స్మశానవాటికలు లేని దళిత కాలనీల్లో స్మశానవాటికలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కియా అనుబంధ పరిశ్రమల్లో 8 గంటల పని విధానాన్ని అమలు చేయడంతో పాటు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు.చేనేత, ఉపవృత్తుల కార్మికులకు నేతన్న సేవా పథకాన్ని అమలు చేయాలని, పెనుకొండ, పాలసముద్రం ప్రాంతాల్లో గత మూడేళ్లుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదల్లో అర్హులైన వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు అందించాలని ప్రభుత్వాలను కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, చేనేత కార్మికులు, కౌలు రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి హరి, సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షుడు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, జిల్లా కమిటీ సభ్యుడు బాబావలి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఫక్రుద్దీన్, వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా కమిటీ సభ్యులు నారాయణ, పెద్దన్న, వెంకట్‌రాముడు, గంగాధర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కొండా వెంకటేష్, నరసింహ, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు చిన్న వెంకటేష్, జబ్బర్, చలపతి, ప్రసాద్, నరసింహ, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు వలి, హనుమంతు, బాబు, సుధాకర్, అంగన్వాడీ వర్కర్స్‌యూనియన్‌నాయకులు బాబమ్మ, జయమ్మ, సీఐటీయూ నాయకులు హబీబ్, కమల్‌భాష, రాజురావు తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రజా చైతన్య ఉద్యమం..

– సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి – సిపిఐ జిల్లా కార్యదర్శి యం. వేమయ్య యాదవ్

**కదిరి రూరల్ ఆగస్టు 10 మనం న్యూస్ :**
దేశ సమైక్యత, రాజ్యాంగ పరిరక్షణ, లౌకికవాదం, సమాఖ్య స్ఫూర్తి, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిపిఐ దేశవ్యాప్త పిలుపు మేరకు ఆగస్టు 6 నుండి 15 వరకు నిర్వహిస్తున్న ప్రచార ర్యాలీలో భాగంగా సిపిఐ నాయకులు సోమవారం కదిరి పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి ర్యాలీని ప్రారంభించి రాయచోటి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం శ్రీ సత్యసాయి సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ పేరుతో అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వంప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను విస్మరించి, దేశ సంపదను కొద్దిమంది పెద్ద కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు అనుకూలంగా వినియోగి స్తోందని ఆయన విమర్శించారు. నిరుద్యోగం, పేదరికం, ధరల పెరుగుదల, రైతాంగ సంక్షోభం, విద్యా,వైద్య రంగాల సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నప్పటికీ వాటి పరిష్కారంపై దృష్టి పెట్టకుండా ప్రజల మధ్య విభజన రాజకీయాలను ప్రోత్సహించడం ఆందోళనకరమని అన్నారు. దేశ యువతకు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదని, నిరుద్యోగం చరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఖాళీ పోస్టులు ఉన్నప్పటికీనియామకాలుచేపట్టకుండా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం యువత భవిష్యత్తును చీకటిలోకి నెడుతోందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన ప్రభుత్వం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్, విద్యుత్ ఖర్చులు పెరగకుండా నియంత్రించడంలో విఫలమైంద న్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ ఇవ్వకపో వడం, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను వరుసగా ప్రైవేటీకరణ చేయడం వల్ల లక్షలాది ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నాయని, ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటు చేతుల్లోకి వెళ్లే పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు. బ్యాంకులు, బీమా, రైల్వే, విమానయాన, పోర్టులు, గనులు, విద్యుత్ వంటి వ్యూహాత్మక రంగాల్లో ప్రభుత్వ పాత్రను తగ్గించడం దేశ ఆర్థిక స్వావలంబనకు ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా కార్పొరేట్ విద్యను ప్రోత్సహించడం వల్ల పేద, మధ్యతరగతి విద్యా ర్థులకు ఉన్నత విద్య అందుబాటులో లేకుండా పోతోంద న్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకుతగిననిధులు,సిబ్బంది,మౌలిక వసతులు కల్పించకుండా ప్రైవేటు వైద్య వ్యవస్థపై ప్రజలను ఆధారపడేలా చేస్తున్నారని విమర్శించారు. మహి ళల భద్రత, సాధికారత గురించి గొప్పలు చెప్పే ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న దాడులు, బాలికలపై నేరాలను అరికట్టడంలో ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేకపోయాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రాజ్యాంగ హక్కులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, శ్రమ జీవుల కష్టం ద్వారా సృష్టించబడిన సంపద కొద్దిమంది పెద్ద వ్యాపార వర్గాల చేతుల్లో కేంద్రీకృతమవుతోందనే విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. దేశ సంపద ఫలాలు అందరికీ సమానంగా అందేలా ప్రజా సంక్షేమ విధానాలు అమలు చేయాలనిడిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం ప్రాజెక్టు పూర్తి, కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు, రాయలసీమ అభివృద్ధి ప్యాకేజీ, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం మరింత గట్టిగా ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ సమైక్యత, ప్రజల జీవన హక్కులు, సామాజిక న్యాయం, ఉపాధి, విద్య, వైద్యం, రైతాంగ పరిరక్షణ, కార్మిక హక్కుల సాధన కోసం ఆగస్టు 6 నుండి 15 వరకు జరిగే ప్రచార పాదయాత్రల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, సెప్టెంబర్ 1న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రజల స్వరాన్ని దేశ రాజధానిలో బలంగా వినిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి నళ్ళజోడు పవన్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు మధు నాయక్, సిపిఐ టౌన్ కార్యదర్శి ఎస్ కె లియాకత్ ఆలీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి అంజన్‌బాబు,సిపిఐడివిజన్‌సహాయ కార్యదర్శి హాసన్, మనోహర్, ఎల్వి రమణ, అదేప్ప ,మండల కార్యదర్శులు రెడ్డప్ప, ఈశ్వరయ్య, రమణ, శ్రీరాముల నాయుడు, రాజారెడ్డి, నాయకులు ముబారక్, కొండయ్య, హనుమత్ రెడ్డి, రవి, సిద్దయ్య, విగ్నేష్, సిద్దు, హరీష్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు

- రెండున్నరేళ్లలోనే అనంత అభివృద్ధికి కొత్త దిశ
- టీఎన్‌టీయసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు



**అనంతపురం, ఆగస్టు 10 మనంన్యూస్ :** అనంతపురం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను టీఎన్‌టీయసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుంచపు వడ్డే వెంకటేశులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ నాయకత్వంలో అనంతపురం నగరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి, డంపింగ్‌ను దాదాపు 70 శాతం వరకు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గతంలో 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందని కొందరు గొప్పలు చెప్పుకోవడం కాదని, కేవలం రెండున్నర సంవత్సరాల కాలంలోనే అనంతపురం అభివృద్ధి అంటే ఇదేనని చేసి చూపిస్తున్న ఘనత ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌కే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో రెండో డివిజన్ మాజీ కార్పొరేటర్ గుర్రం నాగభూషణం, ఆరవ డివిజన్ యూనిట్ ఇంచార్జ్ఆర్.కె.రామకృష్ణ,రూపులగుడి రవికుమార్, పదో డివిజన్ యూనిట్ ఇంచార్జ్, బూత్ సభ్యులు పద్మక్క,గౌరమ్మతో పాటు టిడిపి నాయకులు బాషా, సుబ్బరాయుడు, బ్రహ్మయ్య, ఫాతిమా, నరేష్ చౌదరి, గౌస్ పీరా, గురు ప్రసాద్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్
- డిఎస్సి పరిక్షావిధానంపై వైసీపీ కక్ష సాధింపు మానాలి



**కదిరి,అగస్ట్ 10 మనంన్యూస్:** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా నంబుల పూలకుంట మండలం పెడబల్లి గ్రామంలో నిర్వహించిన డోర్ టు డోర్ – ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులుకందికుంట వెంకట ప్రసాద్ సోమవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగాకలుసుకున్న ఎమ్మెల్యే , కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సమర్థ నాయకత్వంతో రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు,ఉపాధిఅవకాశాలు, సంక్షేమ కార్యక్రమాలు సమన్వయంతో కొనసాగుతున్నా యని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.డీఎస్సీపై దుష్ప్రచారం చేయడం సరికాదు…డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయు లను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధానాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటిపై విషప్రచారం చేయడం బాధ్యతా రాహిత్యమని అన్నారు.అభివృద్ధి పనులకు క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నారు.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సహా రాష్ట్రంలో అనేక కీలక అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేగం పుంజుకు న్నాయని ఎమ్మెల్యేతెలిపారు. రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను అమలు చేసిన కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు తాము చేసినట్టుగా క్రెడిట్ కొట్టేయడానికి ప్రతిపక్ష నాయకులు ప్రయత్నించడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విమర్శిం చారు. ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడమే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ పరిశీలకులు చెంచయ్య నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.




# "సేవే లక్ష్యం-మానవత్వమే మార్గం" వైపు నడుస్తున్న డాక్టర్ నిస్సార్

- ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడంలో ఉన్న ఆనందం ఎక్కడా దొరకదు
- ప్రజా సేవే నా జీవిత ఆశయం
- సిమ్స్ హస్పెటల్ ఎండి నిస్సార్ యాసిన్ ఖాన్



**కదిరి, ఆగస్టు10 మనంన్యూస్:** కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది కోసం ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నిసార్ యాసీన్ఎన్ వై పిఎస్ఎన్ ఫౌండర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కదిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్, సిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నిసార్ యాసీన్ స్వయంగా పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలు,ఆశావర్కర్లు, ఆసుపత్రి సిబ్బందికి అన్నదానం అందించారు.ఈ సందర్భంగా నిసార్ యాసీన్ మాట్లాడుతూ నాకు చాలా సంతోషంగా ఉంది. గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బందికి అన్నదానం చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని డాక్టర్ హుస్సేన్ సార్ మాకు తెలియజేయడం వల్ల ఈసేవ చేసేఅవకాశం మాకు కలిగింది. ఆయనకు ప్రత్యేకధన్యవాదాలు" అని అన్నారు. అలాగే, సిమ్స్ హాస్పిటల్‌లో గత తొమ్మిది నెలలుగా ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని నిసార్ యాసీన్ తెలిపారు. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం, అవసరమైన వారికి అండగా నిలవడంతనకు ఎంతోసంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు,ఆశావర్కర్లు, ఆసుపత్రి సిబ్బందికి అన్నదానం నిర్వహించడం అభినందనీయమని, సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ, "సేవేలక్ష్యం -మానవత్వమే మార్గం" అనే స్ఫూర్తితో ఎన్ వై పిఎస్ఎన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.





# బోనాలకు వేళాయె

సీసీ హరి ఆధ్వర్యంలో చౌడేశ్వరి దేవికి బోనాల పండుగ..



**సోమందేపల్లి టౌన్ ఆగస్టు 10 మనం న్యూస్ :** ఆషాడశుద్ధ అమావాస్య పర్వదినాన ఈనెల 12న చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మండల తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సి సి హరి తెలిపారు. తెలంగాణలో ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో, కనీవిని ఎరగని రీతిలో సోమందేపల్లి లోని పురాతన దేవాలయం, పాత ఊర్లో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలను పెద్ద ఎత్తున బోనాలతో నిర్వహిస్తామని తెలిపారు. ప్రపంచ మానవాళి సుభిక్షంగా ఉండాలని, కుల మతాలకతీతంగా, రాగద్వేషాలకు అతీతంగా, నాడు జరిగే కార్యక్రమానికి అన్ని వర్గాల వారు అన్ని కులాల వారు హాజరై అమ్మవారి కరుణ కటాక్షాలు పొందాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో పలుచోట్ల మహిళలకు ముఖ్యంగా యువతులకు చిన్నారులకు,బోనాలుఅందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని, మనసా వాచా అందరూ తప్పకుండా పాల్గొనాలని తొగట వీర క్షత్రియ సంఘం తరపున కోరుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు సవితమ్మ పాల్గొని పూజలు నిర్వహిస్తారని తెలిపారు. భక్తుల కొంగుబంగారం చౌడేశ్వరి దేవి, శతాబ్దాలుగా గ్రామ దేవతగా వెలుగు గ్రామాన్ని కాపాడుతున్నారని, ప్రతి ఒక్కరూ ఆమె అనుగ్రహ పాత్రులు కావాలని కోరారు. ఈ సందర్భంలో గ్రామంలోని వాడవాడలో చౌడేశ్వరి దేవిజయంతి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# 111 మంది బాధిత లబ్దిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు

ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు



**మడకశిర,ఆగస్టు 10,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గంలోని 111మంది బాధిత లబ్దిదారులకు రూ 44,80,767 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి లు తెలిపారు. మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం వారు లబ్దిదారుల కుటుంబ సభ్యులకు చెక్కులను అందించారు.అదేవిదంగా ప్రజా సమస్యల పరిస్కార వేదిక నిర్వహించారు. నియోజక వర్గంలోని నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిస్కారమే ధ్యేయంగా వారి సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం సహాయనిది చెక్కుల లబ్ధిదారులకు భోజనం ఏర్పాట్లు చేసి, వారికి ఎమ్మెల్యే స్వయంగా వడ్డించి,వారితో కలిసి భోజనం చేశారు.అనంతరం వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్తులో ఏ సమస్యవచ్చినాక్యాంపుకార్యాలయం తలుపులు 24గంటలుతెరిచేఉంటాయని ఎమ్మెల్యేహామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు,లబ్ధిదారులు,ప్రజలు పాల్గొన్నారు.



# హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి వారి శాశ్వత హుండీ లెక్కింపు

- రూ 5,36,202 ఆదాయం - దేవస్థానం ఇఓ చైర్మన్‌లు



**అమరాపురం,ఆగస్టు 10,మనంన్యూస్:** అమరాపురం మండలంలో ప్రసిద్ధి గాంచిన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారి శాశ్వత హుండీ లెక్కింపు నిర్వహించినట్లు దేవస్థానం ఇఓ నరసింహరాజు, చైర్మన్ కె.కరేగౌడ్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం దేవస్తానంలోని శాశ్వత హుండీని దేవస్థానం ఉత్సవ కమిటి సభ్యులు,గ్రామస్తులు,భక్తులు ,పోలీస్,పాత్రికేయులు సమక్షంలో హుండీని లెక్కించగా రూ 5,36,202 ఆదాయం వచ్చినట్లు వారు వివరించారు. హుండీ డబ్బులతో దేవాలయం అభివృద్ధికి వినియోగి ంచనున్న ట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జిల్లా కార్యాలయం నుండి రమేష్ బాబు,చైర్మన్,కమిటి సభ్యులు ,గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవి జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

ఆలయ ధర్మకర్త డిసి. ఈశ్వరయ్య





**సోమందేపల్లి టౌన్ ఆగస్టు 10 మనంన్యూస్ :** జగన్మాత సృష్టికర్త ప్రపంచ మానవాళికి కొంగు బంగారమై విరాజిల్లు శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య, జ్యోతి కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి ఏటా ఆషాడ శుద్ధ అమావాస్య రోజున అమ్మవారి జయంతి జరుపుకోవడం ఆనవాయితీ. నాడు జరిగే కార్యక్రమానికి కులమతాలకతీతంగా అందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈనెల 12న బుధవారం ఉదయం నుండి అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, సహస్ర కలశాభిషేకం, వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య బర్త్ డే కేక్ ను ఆవిష్కరించడం జరుగుతుంద న్నారు. మధ్యాహ్నం అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు భక్తాదులకు భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి సేవలో తరించాలన్నారు

# చిన్నారి వైద్యానికి విలేకరుల మానవతా చేయూత

రూ.5 వేల ఆర్థిక సాయం.. దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి



**డి.హిరేహాల్ ఆగస్టు 10 మనంన్యూస్:** మండల పరిధిలోని సోమలాపురం గ్రామానికి చెందిన చిన్నారి జీవన్ ప్రీత్‌కు మెరుగైన వైద్యం అవసరం కావడంతో మండల పాత్రికేయులు మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. సీనియర్ పాత్రికేయుడు తలారి మల్లయ్య ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రస్తుతం చిన్నారి చికిత్సకు మరింత ఆర్థిక సహాయం అవసరమని, దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు.చిన్న సహాయం.. పెద్ద అండ...చిన్నారి వైద్యానికి అందించే ప్రతి రూపాయి విలువైనదేనని, దాతల సహకారం చిన్నారి కుటుంబానికి భరోసానిస్తుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సమాజంలోని ప్రతి ఒక్కరూ స్పందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోసీనియర్‌విలేకర్లు తలారి మల్లయ్య, గొల్ల రామాంజ నేయులు, సిద్దేశ్ నాయక్, సుగాలి భాస్కర్, తలారి రమేష్, బసవరాజ్, ముత్తప్ప, అనిల్ కుమార్ రెడ్డి, ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంస్కృతిని గౌరవిద్దాం

- ప్రకృతిని కాపాడుకుందాం
- ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం
- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాసమూర్తి



**మడకశిర,ఆగస్టు 10,మనంన్యూస్:** ఆదివాసీ సంస్కృతీని గౌరవవిద్దామని,ప్రకృతిని కాపాడుకుందామని రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ డి.శ్రీనివాసమూర్తి తెలిపారు. పోలవరం జిల్లా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోఅంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్రీనివాసమూర్తి ముఖ్య ఆతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు తోటి సభ్యులు వి. గాంధీ బాబు, మధుసూదన్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక గిరిజనులతో మమేకమై, వారి అద్భుతమైన సంప్రదాయాలు, సంస్కృతి, కళలు, జీవన విధానాన్ని దగ్గరగా ఉండి స్పష్టంగా తెలుసుకున్నారు.ప్రకృతితో సహజీవనం చేస్తూ వారు పెంపొందించుకున్న సాంప్రదాయ జ్ఞానం, పర్యావరణ పరిరక్షణ పద్ధతులు, జీవ వైవిధ్య సంరక్షణ పట్ల వారి నిబద్ధత ఎంతో విలువైనదని వారు కొనియాడారు.గిరిజన బాలల విద్య, ఆరోగ్యం, పోషణ, భద్రత, హక్కులు కాపాడటంతో పాటు, వారి ప్రత్యేకమైన సంస్కృతి, వారసత్వాన్ని పరిరక్షించడం కూడా మన బాధ్యతనన్నారు.ఏది ఏమైననను ఆదివాసీ సంస్కృతిని గౌరవిద్దామని, ప్రకృతిని కాపాడుదామని,జీవ వైవిధ్యాన్ని పరిరక్షిద్దామని వారు పిలుపునిచ్చారు.గిరిజన బాలల భవిష్యత్తును భద్రపరుద్దా మన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతి థులని ఆదివాసులు తమ సాంప్రదాయ బద్దంగా ఘనంగా సన్మానించారు. ఇదే విషయమై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ డి.శ్రీనివాస మూర్తి మడకశిర పాత్రికేయులకు ఫోన్ ద్వారా తెలియజేశారు.



# వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులు, యువత భారీ ర్యాలీ



**మడకశిర,ఆగస్టు 10,మనంన్యూస్:** మడకశిరలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వైసిపి శ్రేణులు,విద్యార్థులు, నిరుద్యోగులు,యువత భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మడకశిర ఇంచార్జీ ఈరలక్కప్ప,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి , రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, రాష్ట్ర వక్కలిగావిభాగ అధ్యక్షుడుజి.రంగేగౌడ్ సారథ్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగులు, యువత కలసి మడకశిర పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వైయస్సార్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ-2025 జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేసారు. డీఎస్సీ నియామకాలపై తక్షణం సీబీఐ విచారణ చేపట్టాలన్నారు.నిరుద్యోగులకు నెలకు రూ 3వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు.విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు.అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు., విద్యార్థులపై ఆర్థిక భారం లేకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగభృతి హామీని తక్షణమే అమలు చేసి నిరుద్యోగ యువతకు అండగా నిలవాలని వారు కోరారు.విద్యార్థులు, నిరుద్యోగులు, యువత సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున మరింత బలమైన ఉద్యమాన్ని చేపడుతుందని వారు హెచ్చరించారు.హామీలుఇవ్వడం మాత్రమే కాకుండా వాటిని అమలు చేయడం ప్రభుత్వ బాధ్యతనని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ రెడ్డి, మండల కన్వీనర్లు, కళ్ళుమరి శ్రీరాములు, త్రిలోక నాథ్, యంజారే గౌడ్, పట్టణ కన్వీనర్ ఓంకుమార్,రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి జయరామ్ యాదవ్,జిల్లాఎస్సీసెల్‌అధ్యక్షులు నరసింహమూర్తి, మాజీ వక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, మాజీ జిల్లాఎస్సీసెల్‌ప్రధాన కార్యదర్శి రేకులకుంట హనుమంతరాయ, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్, జిల్లా మైనారిటీ విభాగం కార్యదర్శి అన్సర్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నగేష్, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వసింబేగ్, జిల్లాయువజనవిభాగంప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నియో జకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, నియోజకవర్గ బూత్ మేనేజర్ మల్లికార్జున, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, నియోజకవర్గం పబ్లిసిటి అధ్యక్షులు సికిందర్, తదితరులు, ప్రజాప్రతి నిధులు, మాజీ సర్పంచులు, నాయకులు,విద్యార్థులు,యువత,నిరుద్యోగులు,అధిక సంఖ్యలో జగనన్న సైనికులు పాల్గొన్నారు.



# 102 జీవోతో బడుగు విద్యార్థులు నష్టపోతారు

**అనంతపురం, ఆగస్టు 10 మనంన్యూస్ :** ఎంబీబీఎస్, బీడియస్ అడ్మిషన్ల విషయంలో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు వ్యతిరేకంగా ఇచ్చిన జీఓ నెంబర్ 102ను రద్దు, చేసి 151ని పునరుద్దరణ చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ నేతలు సోమవారం జేసీ విష్ణు చరణ్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ 102 జీవో ప్రకారం రిజర్వేషన్లు పొందుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పిల్లలు మెడికల్ సీట్లు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అన్ని సీట్లకూ కలిపి ఒకేసారి ఆప్షన్ ఇచ్చే విధానాన్ని రద్దు చేసి, ప్రతి విడత కౌన్సెలింగ్‌కు ముందు వెబ్ ఆప్షన్లు ఇచ్చేందుకు వీలు కల్పిస్తూ.. ఈ ఏడాది జూలై 30న జారీ



చేసిన జీవో 102ను హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం చేసి ఇచ్చిన నివేదిక ఆధారంగా కౌన్సెలింగ్ విషయంలో 2020లో ప్రభుత్వం జీవో 151 తీసుకొచ్చిందన్నారు.దీనిప్రకారం విద్యార్థులు ఒక్కసారి మాత్రమే వెబ్ ఆప్షన్ ఎంచుకునే అవకాశం ఉండేదన్నారు. తాజా జీవో 102తో ప్రతి విడత కౌన్సెలింగ్‌కు ముందు వెబ్ ఆప్షన్ పెట్టుకొనేం దుకు అవకాశం కల్పించారని తెలిపారు. ఈ జీవో తీసుకొచ్చే ముందు నిపుణులతో ఎలాంటి అధ్యయనం జరగలేదన్నారు. దీంతో రిజర్వ్ కేటగిరీ విద్యార్థులు ఓపెన్ క్యాటగిరీ సీట్లు పొందే అవకాశాలు కోల్పోతారన్నారు.ఎన్టీఆర్‌హెల్త్‌వర్సిటీ తరఫు న్యాయవాది టీవీ శ్రీదేవి వాదనలు వినిపిస్తూ.. ఒక్కసారి మాత్రమే వెబ్ ఆప్షన్ ఎంచుకునే అవకాశం ఇవ్వడం వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు సీట్లను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన జీవో 102ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మెడిసిన్ విద్యార్థులు, ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమం చేసి విద్యార్థులకు న్యాయం జరిగే దాకా పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, జిల్లా నేతలు గోవింద్ నాయక్,శ్రీశాంత్, రాజేష్, విజయ్, సాయి రెడ్డిలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి పౌరుడు భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యం

- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 10 నుంచి 15 వరకు జిల్లాలో విస్తృతంగా 'నేషన్ బిల్డింగ్' కార్యక్రమాలు
- హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి ▪ జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 10 మనంన్యూస్ :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోనేషన్ బిల్డింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో" చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు ప్రజల భాగస్వామ్యంతో వివిధ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దేశ నిర్మాణం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను గుర్తించి చురుకుగా భాగస్వామి కావాలన్నారు. త్రివర్ణ కాంతులతో ప్రభుత్వ భవనాల అలంకరణ ఆగస్టు 14, 15 తేదీల్లో జిల్లాలోని ప్రభుత్వ భవనాలు, ప్రధాన ప్రదేశాలను జాతీయ పతాకంలోని మూడు రంగుల విద్యుత్ కాంతులతో అలంకరించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 13 నుంచి 15వ తేదీ వరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ఇల్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. ఆగస్టు 14న జిల్లావ్యాప్తంగా ఒకేరోజు విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. అటవీ శాఖ సహకారంతో ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లోని ప్రముఖ ప్రదేశాలలో మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో 'అనే నేను భవిష్యత్‌పై విద్యార్థుల ప్రతిజ్ఞ ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తరగతుల ద్వారా 'అనే నేను' కార్యక్రమాన్ని



నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో తాము ఏమి కావాలను కుంటున్నారు, రాష్ట్రం, దేశ నిర్మాణంలో తాము ఎలాంటి పాత్ర పోషించాలనుకుంటున్నారు అనే అంశాలపై స్వయంగా ఆలోచించి తమ అభిప్రా యాలను వ్యక్త పరిచేలా ప్రోత్సహించాలన్నారు. ఉత్తమమైన, స్ఫూర్తిదా యకమైన ప్రతిజ్ఞలను ఎంపిక చేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రస్తా విస్తా విద్యార్థులను ప్రోత్సహించాలని డిఇఓ ను ఆదేశించారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో ఆగస్టు 15, కార్యక్రమాలను విజయవంతం చేయాల ని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.

# ఆచార్య ఎన్‌జి రంగ వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పర్యటన



రైతులకు పలు సూచనలు చేసిన శాస్త్రవేత్తలు

**చెన్నేకొత్తపల్లి ఆగస్టు 10 మనం న్యూస్ :** మండలంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న దీర్ఘకాలిక బెట్ట పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత పంటలను తేమ ఒత్తిడి నుంచి రక్షించడంతో పాటు, రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళికను మార్చుకునేలా రైతులకు అవగాహన కల్పించేందుకు ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ యూనివర్సిటీ ( లాం గుంటూరు ) శాస్త్రవేత్తల బృందం సోమవారం మండలంలో పర్యటించింది. ఈ సందర్భంగా ప్యాదిండి, నామాల, బసినేపల్లి, నాగస ముద్రం, దామాజిపల్లి, యర్రంపల్లి గ్రామాల్లో పర్యటించి రైతులతో కలిసి కంది, వేరుశనగ పంటలను పరిశీలించి బెట్ట పరిస్థితుల్లో పంటల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు అందుబాటులో ఉన్న నీటితో రక్షక తడులు ఇవ్వాలని రైతులకు శాస్త్రవేత్తలు సూచించారు. నీటి లభ్యత పరిమితంగా ఉన్న పరిస్థితుల్లో పంట పరిస్థితిని బట్టి పొటాషియం నైట్రేట్ 5 గ్రా./లీటరు నీటికి లేదా 19:19:19 నీటిలో కరిగే ఎరువును 10 గ్రా./లీటరు నీటికి లేదా యూరియా 20 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయడం ద్వారా తాత్కాలికంగా బెట్ట ప్రభావాన్ని తగ్గించవచ్చని తెలిపారు. అయితే పంట దశ, నేల పరిస్థితి స్థానిక సిఫార్సులను అనుసరించి మాత్రమే పిచికారీ చేయాలని సూచిం చారు. రాబోయే వర్షాల ఆధారంగా ఖాళీగా ఉన్న భూము లు, బీడు భూముల్లో స్వల్పకాలిక చిరుధాన్యాలైన కొర్ర, సజ్జ, ఉలవలు, పెసర, మినుము, అలసంద వంటి పంటలనుసాగుచేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. అదేవిధంగా రైతులు పంటల బీమా ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని, వివిధ పంటల్లో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నూతన సాంకేతిక యాజమాన్య పద్ధతులను పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రేకులకుంటవ్యవసాయపరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్‌నటరాజ్,డాక్టర్ భాస్కర్ రావ్, డాక్టర్ లక్ష్మీకళ్యాణి, డాక్టర్ లక్ష్మణ్, వెంకటరమణ, డాక్టర్ భార్గవ్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ,రైతుసేవాకేంద్రలసిబ్బంది సభిహా, రామ్మోహన్, శ్రీలత , అనిత , చందన , నరేష్, ఏ పి సి ఎన్ ఎఫ్ సిబ్బంది రాము, హరినాథ్, నీరజ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.




# సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాల్సిందే

– అనంతపురంలో వెటరన్ జర్నలిస్టుల ధర్నా

**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 10 మనంన్యూస్ :** దేశంలోని 19 రాష్ట్రాల్లో అమలవుతున్న తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లోనూ సీనియర్ జర్నలిస్టులకు తక్షణమే గౌరవప్రదమైన పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వెటరన్ జర్నలిస్టులు ఆందోళన బాట పట్టారు. జిల్లా వెటరన్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం నగరంలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలకొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో జీవితాలను అంకితం చేసి, ప్రజలకు నిరంతరం సమాచారాన్ని అందించిన సీనియర్ పాత్రికేయుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం బాధాకరమన్నారు. వయసు మీద పడిన జర్నలిస్టులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాల్సినఅవసరం ఉందన్నారు. 19 రాష్ట్రాల్లో అమలు.. ఏపీలో ఎందుకు ఆలస్యం?...దేశంలోని 19 రాష్ట్రాల్లో ఇప్పటికే సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాలు అమలవుతున్నాయని, అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ వెంటనే పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సేవలను గుర్తించి, వృద్ధాప్యంలో వారికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. వినతులు ఇచ్చినా స్పందన కరువు...సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, సమాచార శాఖ ఉన్నతాధికారులకు ఇప్పటికే పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని నాయకులు తెలిపారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యమ



బాటపట్టాల్సివచ్చిందన్నారు. డిమాండ్‌పై సానుకూల నిర్ణయం తీసుకోవాలి...వృద్ధాప్యంలో ఉన్న పాత్రికేయులకు పెన్షన్ పథకం ఎంతో అవసరమని, ప్రభుత్వం ఇకనైనా స్పందించి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. తమ డిమాండ్‌ను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింతఉధృతంచేస్తామనిహెచ్చరించారు. ఈ ధర్నాలో వెటరన్ జర్నలిస్టులు, సీనియర్ పాత్రికేయులు, వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతిపత్రాన్ని స్వీకరించిన సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలకొండయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం తగదు

ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏ వీరయ్య



**చిలమత్తూరు, ఆగస్ట్ 10, మనం న్యూస్ :** మండలంలో సమస్యలపై అనేక ఫిర్యాదులో వస్తున్నాయని అధికారులపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పీఏ వీరయ్య ధ్వజమెత్తారు. పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే ఎమ్మెల్యే బాలకృష్ణ సహించరని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమస్యల పరిష్కారం కోసం వీరయ్య ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 72 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో ఎప్పటిలాగే రెవెన్యూ సమస్యలపై అధిక ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి ఎప్పటికప్పుడుపరిష్కరించాలని ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశించినట్లు తెలిపారు. అందుకే ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఇంటింటి సర్వే చేపట్టిన బండి శంకర,రాజు రాయల్



**అనంతపురం, ఆగస్టు 10 మనంన్యూస్ :** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు అనంతపురం ప్రాంతంలో ఇంటింటి సర్వే చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా బిజెపి కాలనీలో మాజీ సర్పంచ్ బండి శంకర, టీఎన్టీయుసి హిందూపురం పార్లమెంట్ సెక్రెటరీ రాజు రాయల్ ఆధ్వర్యంలో ఇంటింటికి సర్వే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం రూరల్ రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే సునీతమ్మ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని, కాలనీలోని ప్రజలందరూ ఇందుకు సహకరిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేపర్ వెంకటేష్, రాము నాయక్, కావేరి నాయక్, టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుబాటి పుట్టినరోజుకి చర్చిలో ప్రార్థనలు

**అనంతపురం,ఆగస్టు 10,మనంన్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజవర్గ శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు ఆధ్వర్యంలో అరవింద నగర్ జీసస్ కంపాషన్ చర్చిలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఆయురారోగ్యాలతో వందేళ్ళు చల్లగా ఉండాలని, ఏసుప్రభు దీవెనలు ఎల్లవేళలా ఎమ్మెల్యేకి ఉండాలని కోరారు. ముందుగా కేక్ కట్ చేసి అనంతపురం అర్బన్ నియోజవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్‌కి పుట్టినరోజు-శుభాకాంక్షలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ నగర అధ్యక్షులు శశికాంత్, క్లస్టర్ ఇన్చార్జి కేశవనాయుడు, యూనిట్ ఇంచార్జి చంద్రకళ, 30వ డివిజన్ టీడీపీ నాయకులు నాగేంద్రమ్మ, వెంకటరత్నం,తెలుగుదేశంనాయకులుగఫార్,ముస్తాక్,అమీనాషా పాల్గొన్నారు.



## డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణ జరపాలి




**ధర్మవరం ఆగస్టు 10 మనంన్యూస్** : డీఎస్సీ-2025 నియామకాల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలు, అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్సీ-2025 నియామకాల్లో పారదర్శకతపై అనుమానాలు ఉన్నాయని నాయకులు ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు సంబంధించిన సమస్యలను కూడా నాయకులు ప్రస్తావించారు. విద్యాదీవెన, వసతిదీవెన పథకాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన డిమాండ్లు డీఎస్సీ--2025 నియామకాలపై సీబీఐ విచారణ జరపాలి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి. విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలి. నిరుద్యోగ భృతిని అమలు చేయాలి. డీఎస్సీ నియామకాల్లో పూర్తి పారదర్శకత పాటించాలి. ర్యాలీలో విద్యార్థులు, నిరుద్యోగ యువత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## చంద్రగిరిలో పోలీసుల అవగాహన కార్యక్రమం

- మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి




**పెనుకొండ ఆగస్టు 10 మనంన్యూస్** : సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఆదేశాల మేరకు పెనుకొండ మండలం చంద్రగిరి గ్రామంలో ఎస్సై రాఘవయ్య ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాఘవయ్య పోలీసు సిబ్బందితో కలిసి గ్రామాన్ని సందర్శించి, గ్రామస్థులతో సమావేశమయ్యారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, పోక్సో చట్టం, మద్యం సేవించడం వల్ల కలిగే దుష్పరి ణామాలు, ఆస్తి సంబంధిత నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్సై సూచించారు. గ్రామంలో ఎవరైనాఅనుమానాస్పదంగాసంచరించినా, నేరాలకు సంబంధి ంచిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం డయల్ 100/112 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో నేరాల నియంత్రణతో పాటు ప్రజలభద్రతకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత ఎంతో ఉందని వివరించారు. రోడ్డుభద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైసీపీ నిరాధార ఆరోపణలు మానుకోవాలి

- కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు సరికాదు.. ఆధారాలుంటే అసెంబ్లీలో నిరూపించాలి
- వడ్డే సిమెంట్ పోలన్న

**అనంతపురం, ఆగస్టు 10 మనం న్యూస్** : కూటమి ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న తీవ్రంగా ఖండించారు. ప్రజల్లో ఆదరణ కోల్పోయిన వైసీపీ ఉనికిని కాపాడుకునేందుకే ప్రభుత్వంపై ఏదో ఒక రకంగా బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా పోలన్న మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టిందని, అర్హత, ప్రతిభ ఆధారంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని తెలిపారు. ఈ నియామక ప్రక్రియను ప్రభుత్వం రికార్డు సమయంలో




పూర్తి చేసి అభ్యర్థులకు నియమకాలు చేశారన్నారు. ఆధారాలు లేని ఆరోపణలతో రోడ్డుపై ధర్నాలు, నిరసనలు చేయడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించలేరని అన్నారు. నిజంగా మీ దగ్గర ఆధారాలుంటే బయటపెట్టండి..అసెంబ్లీలోమాట్లా డండి.. విచారణకోరండి. ఆధారాలు లేకుండా ఆరో పణలు చేస్తూరాజకీయ డ్రామాలు చేయడం మానుకోండి” అంటూఘాటుగావ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల లో సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి కల్పనపై దృష్టి సారించిందని పోలన్న తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం,యువతకుఉపాధి అవకాశాలు పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం ముం దుకు సాగుతోందనిఅన్నారు. ప్రభుత్వంఇప్పటికే16 వేలకుపైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసిందని పలు వార్తా నివేదికలుకూడాపేర్కొం టున్నాయి. “వైసీపీ నేతలు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి. ప్రజలను తప్పుదోవ పట్టించే నిరాధార ఆరోపణలు చేస్తేప్రజలే తగినసమాధానంచెబుతారు. రాజకీయ విమర్శలకు మేము సిద్ధమే.. కానీ యువత భవిష్యత్తుతోఆటలాడితే మాత్రం చూస్తూ ఊరుకోబోం” అని వడ్డే సిమెంట్ పోలన్న స్పష్టం చేశారు.

# శాంతియుత ర్యాలీలను అడ్డుకోవడం దుర్మార్గం



**అనంతపురం, ఆగస్టు 10 మనం న్యూస్ :** డీఎస్సీ నియామకాలకు సంబంధించి స్పోర్ట్స్ కోటాలో అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించారని, దీనిపై తక్షణం సీబీఐ విచారణ చేయించాలని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు ఉద్యమాలు చేస్తామని, అవసరమైతే అసెంబ్లీ ముట్టడికి కూడా సిద్ధమవుతామని హెచ్చరించారు. డీఎస్సీ-2025లో అక్రమాలపై సోమవారం అనంతపురంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నగరంలోని పవర్ ఆఫీస్ నుంచి పాతూరులోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు పార్టీ శ్రేణులు కదంతొక్కాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ నియామకాలను అవినీతిమయం చేశారన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై తక్షణం సీబీఐ విచారణతో పాటు నైతిక బాధ్యతగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీకి



సంబంధించి అసెంబ్లీలో చర్చకు సిద్ధమని అధికార పార్టీ నేతలు చెబుతున్నారని.. శాసన మండలిలో చర్చించే ధైర్యం లేదా? అని అన్నారు. డీఎస్సీ అక్రమాలతో పాటు ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.9500 కోట్లు చెల్లించాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్లతో ఇప్పటికే కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేసి నియోజకవర్గ స్థాయిలో రిలే నిరాహార దీక్షలు కూడా చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు చేపడుతుంటే విజయవాడ, పులివెందుల, గుంటూరు, కడప జిల్లాతో పాటు తాడిపత్రిలో నిరసనలు తెలియజేయడానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని తెలిపారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తాడిపత్రికి వెళ్తుంటే అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రిలో తన ఇంట్లో నుంచి బయటకు రాకుండా చేశారన్నారు. ఈ ప్రభుత్వానికి కాలం దగ్గరపడిందని హెచ్చరించారు. డీఎస్సీలో కోచింగ్ సెంటర్లు పెట్టుకున్న వాళ్లకు, పరీక్ష ప్రక్రియలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా ఉన్న వ్యక్తికి ఫస్ట్ ర్యాంకులు వచ్చాయన్నారు. తక్షణం స్పోర్ట్స్ కోటాకు సంబంధించి వివరాలన్నీ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, విద్యార్థివిభాగంజిల్లాఅధ్యక్షుడుచంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ నిరుద్యోగుల ఆశలను చంద్రబాబు ప్రభుత్వం చిదిమేసిందని తెలిపారు. విద్యార్థి, యువత, నిరుద్యోగులు, డీఎస్సీలో అన్యాయానికి గురైన వారి తరఫున పోరాడుతుంటే రెడ్‌బుక్ రాజ్యాంగంతో అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. యువత రోడ్డు మీదకు వచ్చి ఆందోళనలు చేస్తుంటే పట్టించుకోవడం లేదని,భవిష్యత్‌లోఉద్యమాలు తీవ్రంగా ఉంటామని హెచ్చరించారు. డీఎస్సీలో అన్యాయానికి గురైన అభ్యర్థులతో పాటు యువత, విద్యార్థుల సమస్యలు పరిష్కారంఅయ్యేవరకు ఆందోళనలు చేస్తామన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులను రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్ అంటూ అధికార పార్టీ నేతలు అవహేళగా మాట్లాడుతున్నారని, భవిష్యత్‌లో యువత సత్తా ఏమిటో తెలియజేస్తామన్నారు.

- ప్రభుత్వం దిగొచ్చే వరకు ఉద్యమిస్తాం
- అవసరమైతే అసెంబ్లీ ముట్టడి చేస్తాం
- డీఎస్సీపై మండలిలో చర్చించడానికి ధైర్యం లేదా?
- డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణ జరగాలి
- స్పోర్ట్స్ కోటాలో అడుగడుగునా నిబంధనల ఉల్లంఘన
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపాటు
- డీఎస్సీ అక్రమాలపై అనంతపురంలో కదంతొక్కిన శ్రేణులు



# మాధవ్ జన్మదినం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**పెనుకొండ ఆగస్టు 10 మనం న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్‌కి పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాధవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతల సురేష్ , జిల్లా ఇన్‌చార్జి కునిగిరి నీలకంఠ, జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్, శేఖర్ స్వామి సూచనల మేరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు పాలు, పండ్లు, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ గోపినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా హిందూపురం, మడకశిర, పరిగి, పుట్టపర్తి, కదిరి, గోరంట్ల, ధర్మవరం తదితర మండలాల్లో కూడా బీజేపీనాయకులు, కార్యకర్తలు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా, పేదలు, నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడు తున్న వారికి అండగానిలవాలనే ఉద్దేశంతో మాధవ్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. మాధవ్ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ మండల అధ్యక్షులు మమతమ్మ, ఎనుముల రామకృష్ణ, అనంతపురం ఎస్సీ మోర్చా ఇన్‌చార్జి, సీనియర్ నాయకులు రామాంజనేయులు, రవి, హనుమాన్ యాదవ్, వెంకటరమణ, నాగరాజు, వంశీకృష్ణ, ధనుంజయ, కేదార్‌నాథ్, యతిరాజ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తే మా అజెండా! “హామీలలో అమలు ఎంత?

▪ కూటమిలో చిత్తశుద్ధి ఉంటే డీఎస్సీపై సీబీఐ విచారణ జరపండి ▪ “ ప్రశ్నించే గొంతులను, మా పోరాటాన్ని ఆపలేరు!
▪ “పేద విద్యార్థుల చదువును ఆపే ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తాం!” ▪ నిరసన ర్యాలీతో కూటమిపై డాక్టర్ సాకే శైలజానాథ్ ఫైర్



**బుక్కరాయసముద్రం ఆగస్టు 10, మనం న్యూస్:** శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో కలిసి మండల పార్టీ అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ పెద్దమ్మ గుడి సర్కిల్ నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు ఫ్లకార్డ్స్ ప్రదర్శిస్తూ నినాదాలతో తేరు బజారు వీధుల గుండా భారీ నిరసన ర్యాలీనీ నిర్వహించారు. లిఈ కార్యక్రమంలో నియోజకవర్గం డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో మనం నిర్వహిస్తున్న ఈ ర్యాలీ ఒక సాధారణ రాజకీయకార్యక్రమం కాదు. ఇది నిరుద్యోగ యువత ఆక్రందనకు ప్రతిరూపం. ఇది విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటం. ఇది ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్న పేద విద్యార్థుల ఆవేదన.ఇది డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలనే డిమాండ్. అదే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చాలా స్పష్టంగా చెబుతున్నాం ప్రజలను మభ్యపెట్టే మాటలు ఇక చాలూ హామీలు ఇచ్చి తప్పించుకునే రోజులు ఇక చాలూ! యువత భవిష్యత్తుతో రాజకీయాలు ఆడే రోజులు ఇక చాలూ!ప్రజా సమస్యలకు సమాధానం చెప్పాల్సిందే! అని అన్నారు. డీఎస్సీ ప్రక్రియపై అభ్యర్థుల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మేము అడుగుతున్న ప్రశ్న ఒక్కటే?...అక్రమాలు జరగలేదని ప్రభుత్వం నమ్ముతున్నప్పుడు సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతోంది?సీబీఐ విచారణకు సిద్ధమవ్వండి. నిజాలు బయటకు రానివ్వండి. తప్పు జరగకపోతే ప్రభుత్వం క్లీన్‌చిట్ తీసుకోవచ్చు కాద?విద్యాశాఖకు సంబంధించిన ఇంత తీవ్రమైన ఆరోపణలు వస్తున్నప్పుడు సంబంధిత మంత్రి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా?మంత్రి పదవి అంటే కేవలం అధికారం అనుభవించడానికి కాదు. బాధ్యత వహించడానికి! అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ఉద్యోగం లేదు...ఉపాధి లేదు... పోటీ పరీక్షలకు ఖర్చులు పెరుగు తున్నాయి... కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోంది...ఇలాంటి పరిస్థితుల్లో నిరుద్యోగ యువతకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఏమి చేస్తోంది?పేద కుటుంబాల పిల్లలు



ఉన్నత విద్య చదవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో ముఖ్యమైనది. ఒక తండ్రి తన కొడుకును చదివించడానికి అప్పు చేస్తాడు.ఒక తల్లి తన కూతురు చదువు కోసం తన బంగారం తాకట్టు పెడుతుంది. విద్యార్థి కాలేజీకి వెళ్లి “నా ఫీజు ఎప్పుడు వస్తుంది?” అని అడిగే పరిస్థితి వస్తే అది ప్రభుత్వ వైఫల్యం కాదా? ఇది విద్యార్థి భవిష్యత్తుతో ఆటలాడటం కాదా? అని అన్నారు. శింగనమల నియోజకవర్గం గడ్డమీద నుంచి నేను ప్రభుత్వానికి ఒక బహిరంగ సవాల్ చేస్తున్నాను.డీఎస్సీలో తప్పు జరగలేదని మీకు అంత నమ్మకం ఉంటే – సీబీఐ విచారణకు అంగీకరించండి!ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెబితే–పూర్తిలెక్కలను ప్రజల ముందు పెట్టండి! నిరుద్యోగ భృతిపై హామీ ఉంటే – అమలు తేదీ ప్రకటించండి! యువత భవిష్యత్తుపై మీకు చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించండి!ప్రభుత్వం వెంటనే స్పందిం చాలి. మా నాలుగు డిమాండ్లు స్పష్టంగా ఉన్నాయి! డీఎస్సీ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలి! బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి! ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలి!నిరుద్యోగ భృతి ?3,000 వెంటనే అమలు చేయాలి!ఈ నాలుగు డిమాండ్లు నెరవేరే వరకు మన పోరాటం ఆగదు! అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నార్పల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ నియామక ప్రక్రియపై అనేక మంది అభ్యర్థులు సందేహాలు, అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చేయాల్సింది ఏమిటి? ప్రతి అనుమానాన్ని పార దర్శకంగా నివృత్తి చేయడం. అందుకే ఈ వ్యవహారంపై స్వతంత్ర సీబీఐవిచారణ జరిపినిజానిజా లను ప్రజలకు తెలియ జేయాలని మేము బలంగా డిమాండ్



చేస్తున్నా మన్నారు. రాజకీయాల్లో పదవులు శాశ్వతం కావు. కానీ ప్రజల విశ్వాసం శాశ్వతం కావాలి. అందుకే ఈ వివాదంపై రాజకీయ బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ తన పదవికి రాజీనామా చేసి స్వతంత్ర విచారణకు అవకాశం కల్పించాలని మేము డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో నియో జకవర్గ పరిశీలకులు ఎల్ఎం మోహన్ రెడ్డి , భోగాతి ప్రతాపరెడ్డి, బండ్లపల్లి ప్రతాపరెడ్డి, బొమ్మను శ్రీరామ్ రెడ్డి, మడుగుపల్లి నాగేశ్వర్ రెడ్డి, చామలూరు రాజగోపాల్, మండల పార్టీఅధ్యక్షులు,గువ్వల శ్రీకాంత్ రెడ్డి,ఎల్లారెడ్డి, పరంధామ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఖాదర్ వలీ, శివశంకర్, నాయకులు ఆదినారాయణ, మల్లికార్జున, నాగలింగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి,శ్రీనివాస్‌నాయక్, పూల నారాయణ స్వామి, లలితకళ్యాణి,నాగరత్నమ్మ,పద్మావతి, ఐటీ విభాగం జోనల్ మంజునాథ్, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, స్టూడెంట్ విభాగం అధ్యక్షులు రేవంత్ రెడ్డి, నాయ కులు ఉట్టికాటమయ్య,హరికృష్ణ,ఆంజనేయులు,సురేష్ కుమార్, పట్నం పనింద్ర, ఎన్వి నారాయణ, భయపరెడ్డి, నరేష్, ఓబిరెడ్డి, సుంకిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, విష్ణు నారాయణ,వెంకటనారాయణ, సాకేరామాంజనేయులు, ప్రభుదాస్, నాయకులుకార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో అభివృద్ధికి అడుగులు వేద్దాం : ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్ ఆగస్టు 10 మనం న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేందు కోసమే కృషి చేస్తున్న విద్యాశాఖ మంత్రి..ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మారుమూల గ్రామాల నుంచి బడికి వచ్చే విద్యార్థికి సైకిల్ అత్యవసరం మీ పిల్లలను మొబైల్ ఫోన్లు, సోషియల్ మీడియాకు దూరంగా ఉంచండి ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి విద్యార్థులను ప్రోత్సహించేందుకే విద్యాచక్రం ద్వారా కానుకగా సైకిల్ అందిస్తున్నాం ఎమ్మెల్యే అమిలినేని మధ్యాహ్న భోజనం దగ్గర నుంచి గరిట, జగ్గు, గుడ్డుపైన కూడా తన పేరు, బొమ్మతో నీచ రాజకీయం చేశాడు.విద్యార్థులకు సేవ చేసే భాగ్యం కలగడం నా అదృష్టం చిన్నారులు బ్యాగులు మోసుకుని నడుచుకుంటూ వెలుతుంటేచూసి బాధ కలిగి నేడుసైకిళ్లు అందిస్తున్నా అందరికి అమ్మవడి అని ఒక్కరికి ఇచ్చి నమ్మక ద్రోహం చేశారు.కూటమి ప్రభత్వం చెప్పిన విధంగా ఒక ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అందరికీ తల్లికివందనం అందించాం గ్రామీణ విద్యార్థులకు సైకిళు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వైసీపీ ప్రభుత్వం అమ్మవడి 5500 కోట్లు ఇస్తే కూటమి ప్రభుత్వం తల్లికివందనం 10,190 కోట్లు అందించాం 30,000 మంది అంగన్వాడీ టీచర్లకు కూడా తల్లికివందనం ఇచ్చాం.ఎస్సార్సీ సంస్థ తరుపున ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు 5కోట్ల రూపాయల ఖర్చుతో 7300 సైకిళ్లు నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నాం ఇంత పెద్ద కార్యక్రమానికి ఎస్సార్సీ సంస్థలో పనిచేస్తున్న 7000మంది శ్రమ ఉంది. విద్యార్థుల భవిష్యత్తుకు తోడుగా ఉండి విద్యకు ప్రాధాన్యత కల్పించి వారికి మరింత ప్రోత్సాహం అందించడం కోసం సరైన రవాణా సౌకర్యం లేక పాఠశాలలకు నడుచుకుంటూ వెళ్తున్న గ్రామీణ ప్రాంతాల 9,10 తరగతి, ఇంటర్ విద్యార్థులకు కానుకగా సైకిళ్లు అందిస్తున్నామని గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మధ్యాహ్న భోజనం పేరును కూడా జగన్ పేరుపెట్టుకుని, చివరికి గుడ్డు,గరిట,జగ్గుపైబొమ్మలువేయించుకోవడమే కాకుండా పిల్లలకుఇచ్చేబ్యాగు, పుస్తకాలు,బెల్టు, టైపై కూడా బొమ్మలు వేసుకుని రాజకీయం చేసాడని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు మాకోడికి గ్రామంలో స్థానిక నాయకులతో కలసి ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పాల్గొని రెండేళ్ల సంక్షేమం, అభివృద్ధిని వివరించి, వారిని ఆప్యాయంగ పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామీణ విద్యార్థులకు ప్రోత్సాహక కానుకగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందిస్తున్నసైకిళ్ల పంపిణీని శెట్టూరు మండలం మాకోడికి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో నిర్వహించగా టీడీపీమండల, స్థానికనాయకులు ఎమ్ఈఓలు, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఉపా ధ్యాయ బృందంతో కలసి పాల్గొనిసైకిళ్లు విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అంద జేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుమాట్లాడుతూవిద్యార్థుల బంగారు భవిష్యత్తును అత్యుత్తమంగా తీర్చిదిద్దడం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అందులో భాగంగానే కార్పొరేట్ స్థాయిలో మౌళిక వసతులు కల్పించి అదే తరహాలో స్కూల్ యూనిఫామ్ దగ్గర నుంచి షూష్, బెల్ట్, బ్యాగ్, పుస్తకాలు అందించి, నాణ్యమైన సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తూ పాఠశాలలను బలోపేతం చేస్తున్నారని, రాష్ట్రానికి భోగాపురం ఒక వైభవని నేడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభం అవడం మన రాష్ట్రానికి గర్వకారణమని, అందరికి అమ్మవడి అని చెప్పి తీరా అం దించే సమయానికి ఒక్క ఇంట్లో ఒక్కరికే ఇచ్చి వారి చదువులను తుంగలో తొక్కాడన్నారు.కేవలం అమ్మవడి పథకం ద్వారా కేవలం 5500 కోట్లు అందించారని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తల్లిదండ్రుల బాధలు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంట్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులు ఎంతమంది ఉంటే అందరికి తల్లికివందనం అందిస్తామనిహామీ ఇచ్చినేడు 10,190 కోట్లు కేటాయించి ప్రతి తల్లి ఖాతాకు జమ చేసి నిబద్ధత చాటుకున్నారని అందులో కూడా చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న 30,000 మంది అంగన్వాడీ ఉపాధ్యాయులకు అందించి కూటమి ప్రభుత్వం గొప్ప మనసు చాటుకుందనితెలిపారు..అంతేకాకుండా గతంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసి ఉపాధ్యాయులను బ్రాంది షాపుల వద్ద ఉం చారని అన్నారు..ఎన్నికల ముందు గ్రామాలకు వెళ్లిన సందర్భంలో చాలా చోట్ల విద్యార్థులు పుస్తకాల బ్యాగులు మోసుకుని నడుచుకుంటూ రావడం చుసి బాధ కలిగి అనాడే అనుకున్నా విద్యార్థులకు ఏదో ఒక రాకంగా వారి ఇబ్బందులు తొలగించాలని నిర్ణయిం చుకున్నానని నేడు వారికి సైకిళ్లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు..ప్రతి విద్యార్థి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని, వారికి అనవసరపు పనులకు కేటాయించకుండా చదువుకునేందుకు ఎక్కువ సమయం కేటాయించి వారి బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలవాలన్నారు.మోడీసహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ దేశవిదేశాలు తిరిగి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చిరాష్ట్రాన్ని అభివృద్ధిచేస్తున్నారని, మన ప్రాంతంలో ఎంతో మంది ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాల వెళుతున్నారని, తిమ్మసముద్రం ప్రాంతంలోఇప్పటికే ఉన్న1200ఎకరాలను మరో 3000 ఎకరాలు భూమి తీసుకుని రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద ఇండస్ట్రీయల్‌కారిడార్‌ఏర్పాటు చేయబోతున్నారని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని అంతే కాకుండా ఈ ప్రాంథంలో భూములు ధరలు పెరుగుతాయన్నారు








# పేదల ఆరోగ్యానికి అండగా కూటమి ప్రభుత్వం

■ 50 మంది లబ్ధిదారులకు రూ.36.57 లక్షలు పంపిణీ ■ సిఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి,ఆగస్ట్ 10 మనంన్యూస్:** కదిరి నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాలకు అండగా నిలుస్తూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ ఎఫ్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ లబ్దిదారులకు సోమవారం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో అందజేశారు.కదిరి పట్టణ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో కదిరి నియోజకవర్గానికి చెందిన 50 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.36,57,468 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు అనారోగ్యం, వైద్య చికిత్స ఖర్చులు ఆర్థికంగా భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సిఎంఆర్ ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయంఅందేలా తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పేదల వైద్య అవసరాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేగంగా ఆర్థిక సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కదిరి నియోజకవర్గంలోఇప్పటివరకు 654మందిలబ్ధిదారులకు మొత్తం రూ.5,49,45,785 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, కదిరి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం ఆర్ ఎఫ్ ద్వారా ఆర్థికసహాయంఅందించినందుకులబ్ధిదారులు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీయకండి

టిడిపి నాయకులు కె ఎస్ బహుద్దీన్



**కదిరి రూరల్ ఆగస్టు 10 మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు దక్కుతుందని టిడిపి నాయకులు కేఎస్ బహుద్దీన్ సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నాయకులు డీఎస్సీ2025 అర్హత కలిగిన ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా వ్యవహరిస్తున్న వైయస్సార్సీపీ శ్రేణులకు ఆయన హితువు పలికారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజధాని విషయంలో రోజుకో విధంగా మాట్లాడుతున్నారని, మావిగన్ అంటూ రాజధాని ప్రాంతంలో అభివృద్ధిని అడ్డుకుంటు న్నారనీ ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ 4000 తో పాటు మరో 3000 అదనంగా చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారాయణ లోకేష్ దూర దృష్టితో రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నారని అలాంటి వారికి ప్రజలు సహకరి ంచాలని ఆయనతెలిపారు.డీఎస్సీ 2025 ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు కొండారెడ్డి బురుజు వద్ద చేసిన ర్యాలీ ఎంతో విజయవంతం అయిందని , రాష్ట్రంలో వైసిపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని ఆయన తెలిపారు.

## కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించిన టీడీపీ నాయకులు



**ధర్మవరం ఆగస్టు 10 మనం న్యూస్ :** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ధర్మవరం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్సూచనతో పోతుల నాగేపల్లిలో సోమవారం టీడీపీ నాయకులు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గొట్లూరు సింగిల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సీసీ రోడ్లతో పాటు గ్రామాల మధ్య లింక్ రోడ్ల నిర్మాణం చేపడుతు న్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తమ గ్రామంలో కనీసం ఒక కిలోమీటరు సిమెంట్ రోడ్డు కూడా నిర్మించలేదని గ్రామస్తులు పేర్కొ న్నారని చెప్పారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు సంవత్సరానికి రూ.20 వేల చొప్పున అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా ప్రతి నెలా వృద్ధులు, ఇతర అర్హులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల చేనేత కార్మికులకు కూడా ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం, వెలుగొండ వంటి సాగునీటి ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నారని నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ కో-కన్వీనర్ రమేష్, పోతులనాగేపల్లినాయకులు చంద్రబాబు నాయుడు, శ్రీనివాసులు, ధనశేఖర్, కన్నాంపల్లి పోతలయ్య, నరేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్టిపిలపై చర్యలు తీసుకోవాల్సిందే !

■ వార్డు ప్లానర్ల ప్రమేయంపై కూడా విచారణ జరిపించండి ■ నగరపాలక పిజిఆర్ఎస్లో నిరుద్యోగుల ఐక్యవేదిక టిపి. రామన్న ఫిర్యాదు



**అనంతపురం, ఆగస్టు 10 మనం న్యూస్ :** అనంతపురం నగరపాలక ప్లానింగ్ విభాగం నుండి ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన ఆదాయాన్ని కొందరు హాంఫట్ చేస్తున్నారని, ఇందులో ప్రమేయం ఉందని ఆరోపణలు ఉన్న వార్డు ప్లానర్లపై కూడా విచారించి చర్యలు తీసుకోవాలని నిరుద్యోగుల ఐక్యవేదిక వ్యవస్థాపకులు టిపి. రామన్న కోరారు. సోమవారం నగర పాలకలో నిర్వహించిన పిజిఆర్ఎస్లో నగరపాలక ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిపై, పలు పత్రికల్లో వచ్చిన కథనాలను కమిషనర్ కు లిఖిత పూర్వకంగా వివరించారు. బిల్డింగ్ అనుమతులకు సంబంధించి ఫైల్స్ అప్రూవల్ లో చాలా గోల్మాల్ జరుగుతుందని , మరి ముఖ్యంగా ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన 14% పన్ను, ఇంపాక్ట్ ఫీజు, వివిఎల్టి ఫీజు తదితర వాటిలో చేతివాటం ప్రదర్శిస్తున్నారనిఆరోపించారు. పక్క ఆధారాలతో ఇటీవల మనం పత్రికలో కూడా ఫలానా ఎల్టిపి పలానా ఫైల్లో 14% పన్ను లేకుండా బిల్డింగ్ అనుమతులు పంపారని స్పష్టంగా రాశారు అన్న విషయాన్ని కూడాగుర్తుచేశారు.అందుకుస్పందించిన కమిషనర్ తప్పకుండాచర్యలుతీసుకుంటామని,తక్షణమే ఆరోపణలు ఉన్న ఎల్టిపిలపై విచారణకు ఆదేశి స్తామని తెలియజేసిన వెంటనే అక్కడే ఉన్న ఇన్చార్జ్ ప్లానింగ్ అధికారికి ఆఫిర్యాదులేఖను పంపితక్షణం విచారణ జరపండని ఆదేశించడం కూడా జరిగింది.

## నేతన్న సేవ పథకం అక్రమాలపై విచారణ జరపాలి



**ధర్మవరం ఆగస్టు 10 మనంన్యూస్ :** చేనేత కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నేతన్న సేవ పథకంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాలని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగస్టు 7న నేతన్న సేవ పథకాన్ని అమలు చేశారని తెలిపారు. అయితే కొందరు సచివాలయ సిబ్బంది చేతివాటంతో అర్హులైన చేనేత కార్మికులకు కాకుండా ఇతరులకు పథకం నిధులు జమయ్యేలా చేశారని ఆరోపించారు.దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన చేనేత కార్మికులు కదిరి గేటు వద్ద ఉన్న నేతన్న విగ్రహం సమీపంలో ధర్నా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో ఐఏఎస్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించి, అర్హులైన చేనేత కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అర్హులైన చేనేత కార్మికులకు నేతన్న సేవ పథకం కింద ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ రేపు ఉదయం 10 గంటలకు ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు గుర్రం వెంకటస్వామి, రవికుమార్, వై. రమణతో పాటు పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.కావాలంటే దీనికి ఇంకా పదునైన ఈనాడు హెడ్డింగ్లు 5-6 కూడా సూచించగలను.



## ఘనంగా బత్తల అక్షయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**కదిరి రూరల్ ఆగస్టు 10 మనంన్యూస్:** రూరల్ పరిధిలోని కుమ్మర వాండ్లపల్లి గ్రామంలోవైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు రాయదుర్గం నియోజకవర్గ పరిశీల కులు, డాక్టర్ బత్తల హరిప్రసాద్ కుమారుడు బత్తల అక్షయ్కుమార్ జన్మదినవేడుకలను ఆయననివాస గృహంలో వైసిపి నాయకులు ఘనంగానిర్వహించారు. ఈ జన్మదినవేడుకల్లో భాగంగా తన నివాసంలో కేక్కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైసిపి నాయకులకు భోజనఏర్పాట్లుచేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ బత్తలవెంకటరమణ.బాబాముబారక్ శంకర్రెడ్డిబాబ్జాన్ పాల్గొన్నారు.



## బాలుడి వైద్యానికి రూ.5 వేల సాయం

జీవన్ ప్రీత్ కుటుంబానికి ఎంపీటీసీ మొండి మల్లికార్జున చేయూత



**డి.హిరేహాల్ ఆగస్టు 10 మనంన్యూస్:** అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతున్న జీవన్ ప్రీత్ అనే బాలుడికి ఎంపీటీసీ మొండి మల్లికార్జున మానవతా దృక్పథంతో ఆర్థికసాయం అందించారు.బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలనగదును అందజేసికుటుంబానికిఅండగా నిలిచారు.ఈసందర్భంగా మొండి మల్లికార్జున మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తనవంతు సహాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నానన్నారు. బాలుడు త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం కోసం బాలుడి పరిస్థితిని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలువశ్రీనివాసులు దృష్టికితీసుకెళ్లి, ప్రభుత్వంనుంచిఅవసరమైన సహకారంఅందేలా కృషిచేస్తానని ఆయన తెలిపారు. చికిత్సకుఅవసరమైనమేరకు ఆ కుటుంబానికితనవంతుఅండగాఉంటానన్నారు. బాలుడివైద్యానికిఆర్థిక సాయం అందించిన మొండి మల్లికార్జునకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# తప్పు రైతుదా...వ్యవస్థదా?

▪ వరి వద్దంటున్నారు.. ప్రత్యామ్నాయ పంటలకు భరోసా ఏది? ▪ వర్షపాతంలో అనిశ్చితి వేళ పంటల వైవిధ్యం అవసరమే.. కానీ రైతు పంట మార్చేలా మార్కెట్ భరోసా, ప్రభుత్వ విధానాలు, క్షేత్రస్థాయి సేవలు సిద్ధంగా ఉన్నాయా?



**గార్లదిన్నె ఆగస్టు 10 మనంన్యూస్ :** విత్తనం వేయడానికి ముందు రైతు ఆకాశం వైపు చూస్తాడు. వాన కోసం ఎదురుచూస్తాడు. నేలలో తేమ కనిపిస్తే విత్తనం వేస్తాడు. మొలక వచ్చిన నాటి నుంచి పంట చేతికొచ్చే వరకు కంటికి రెప్పలా కాపాడతాడు. పురుగు కనిపిస్తే మందు.. పోషక లోపం కనిపిస్తే ఎరువు.. నీటి అవసరం ఉంటే అప్పు తెచ్చయినా సాగునీరు. పెట్టుబడులు పెరిగినా వెనక్కి తగ్గడు. ఎందుకంటే ఆ పంటపైనే అతడి కుటుంబ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.కానీ రైతు కష్టానికి చివరి మెట్టు చేరేసరికి మరో అనిశ్చితి ఎదురవుతుంది. పంట చేతికొచ్చింది.. మరి ధర ఎంత?పెట్టుబడులు పెరుగుతున్నాయి. వాతావరణం మారుతోంది. మార్కెట్ పరిస్థితులు మారుతున్నాయి. అయినా రైతు ఆదాయంలో మాత్రం స్థిరత్వం కనిపించడం లేదు.ఇక వాతావరణ మార్పులు వ్యవసాయాన్ని మరింత సంక్లిష్టంగా మారుస్తున్నాయి. ఒకప్పుడు కాలానుగుణంగా వస్తాయని భావించిన వర్షాలు ఇప్పుడు ఎప్పుడు వస్తాయో.. ఎంత వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఒకసారి దీర్ఘకాల వర్షాభావం.. మరోసారి ఒక్కసారిగా భారీ వర్షాలు. వర్షపాతం మొత్తంకన్నా పంటకు అవసరమైన సమయంలో వర్షం పడిందా లేదా అన్నదే కీలకంగా మారుతోంది.ఈ పరిస్థితుల్లో నీటిని అధికంగా వినియోగించే పంటల నుంచి తక్కువ నీటితో సాగయ్యే పంటల వైపు మళ్లాలని నిపుణులు సూచిస్తున్నారు. పంటల వైవిధ్యం పెరగాలి. నీటి వినియోగం తగ్గాలి. ఇందులో సందేహం లేదు.కానీ రైతు ముందున్న ప్రశ్న మాత్రం అలాగే ఉంది.వరి వద్దంటున్నారు.. మరి ఏ పంట వేయాలిఆ పంటకు మార్కెట్ ఎక్కడ పెట్టుబడి ఎంత దిగుబడి ఎంత ధర ఎంతపంట దెబ్బతింటే నష్టాన్ని ఎవరు భరిస్తారఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా కేవలం 'పంట మార్చండి' అని చెప్పడం ఎంతవరకు సమంజసం?రైతును మార్చే ముందు.. రైతుకు మార్గం చూపాలి.పంటను మార్చే ముందు.. మార్కెట్‌ను సిద్ధం చేయాలి.సాగు విధానాన్ని మార్చే ముందు.. భరోసా కల్పించాలి.వరినే ఎందుకు ఎంచుకుంటున్నాడు రైతు వరినే ఎందుకు సాగు చేస్తున్నాడో ముందుగా అర్థం చేసుకోవాలి.వరి సాగు అతనికి తెలుసు. విత్తనం ఎక్కడ దొరుకుతుందో తెలుసు. ఎరువులు ఎలా వేయాలో తెలుసు. తెగుళ్లు వస్తే ఎవరిని సంప్రదించాలో తెలుసు. కోత, నూర్పిడి నుంచి విక్రయం వరకు ఒక వ్యవస్థ అతనికి పరిచయం.అన్నింటికంటే ముఖ్యంగా.. పంట పండిన తర్వాత ఎక్కడ అమ్ముకోవాలో రైతుకు తెలుసు.కొనుగోలు కేంద్రం ఉంటుందనే నమ్మకం ఉంది. ప్రభుత్వ సేకరణపై ఒక భరోసా ఉంది. అందుకే రైతు వరిని కేవలం అలవాటుతో కాదు.. భరోసాతో సాగు చేస్తున్నాడు.మరి వరి సాగును తగ్గించమంటే.. ఆ భరోసాకు ప్రత్యామ్నాయం ఎవరు ఇస్తారు? పంట మార్పు.. మాటల్లో సులభం...'వరి తగ్గించండి.. కంది వేయండి. మినుము వేయండి. చిరుధాన్యాలు సాగు చేయండి' అని చెప్పడం సులభమే. కానీ రైతు పొలంలోకి వెళ్లి చూస్తే అసలు సమస్య తెలుస్తుంది.కొత్త పంట అంటే కొత్త విత్తనం. కొత్త సాగు పద్ధతి. కొత్త తెగుళ్లు. కొత్త పెట్టుబడి. కొత్త మార్కెట్. కొత్త రిస్క్.ఏ రకం విత్తనం? ఎప్పుడు విత్తాలి? ఎకరాకు ఎంత పెట్టుబడి ఏ ఎరువులు ఏ పురుగు మందులు పంట చేతికొస్తే ఎవరికి అమ్మాలిపంట మార్చడం అంటే విత్తనం మార్చడం కాదు.. రైతు మొత్తం నిర్ణయ ప్రక్రియను మార్చడం.అది కేవలం సమావేశాలతో.. కరపత్రాలతో.. ప్రకటనలతో సాధ్యం కాదు.రైతు పొలం వద్దకు వ్యవస్థ వెళ్లేదెప్పుడు...రైతులకు అవగాహన కల్పించామని అధికారులు చెబుతుంటారు. కానీ రైతు నిర్ణయాన్ని మార్చడానికి అవగాహన కార్యక్రమాలు మాత్రమే సరిపోతాయా ప్రత్యామ్నాయ పంటను రైతు పొలంలో చూపించాలి. ఒక గ్రామంలో కొన్ని ఎకరాలను ఎంపిక చేసి నమూనా సాగు చేపట్టాలి. పెట్టుబడి ఎంత దిగుబడి ఎంత నికర ఆదాయం ఎంత మార్కెట్ ఎక్కడ అన్నది రైతు కళ్లముందు కనిపించాలి.ఎందుకంటే రైతు మాటకంటే.. తన పొలంలో కనిపించిన ఫలితాన్ని ఎక్కువగా నమ్ముతాడు.అందుకే పంట మార్పు ప్రచారం



కార్యాలయాల్లో కాదు.. రైతు పొలంలో మొదలవ్వాలి.మార్కెట్ లేకుండా పంట మార్పు ఎలా?ఇదే అసలు సమస్య..వరి పండితే ఎక్కడ అమ్మాలో రైతుకు తెలుసు. మరి కంది పండితేమినుము పండితే కొర్ర, సజ్జ, రాగి పండితే కొనేవారు ఎవరు ప్రభుత్వ కొనుగోలు ఉంటుందా ప్రాసెసింగ్ పరిశ్రమలు ఎక్కడ నిల్వ సదుపాయాలు ఉన్నాయా ధర పడిపోతే రక్షణ ఏది ఈ ప్రశ్నలకు పంట వేసే ముందే సమాధానం ఉండాలి.రైతు విత్తనం వేసే రోజే.. 'నీ పంటను ఈ సంస్థ కొనుగోలు చేస్తుంది. ఇంత ధరకు మార్కెట్ ఉంది. ధర పడిపోయినా కనీస రక్షణ ఉంటుంది' అనే నమ్మకం కల్పించాలి. అప్పుడే రైతు పంట మార్చడానికి ముందుకొస్తాడు. తక్కువ నీరు.. ఎక్కువ లాభం ఎక్కడ?సజ్జ, రాగి, కొర్ర, సామ, కంది, పెసర, మినుము, నువ్వులు, వేరుశెనగ వంటి పంటలు తక్కువ నీటితో సాగయ్యే అవకాశమున్న పంటలే. కానీ తక్కువ నీరు అవసరమవుతుందని మాత్రమే రైతు పంట మార్చడు.రైతుకు కావాల్సింది నీటి పొదుపుతో పాటు ఆదాయం.తక్కువ నీరు అవసరమయ్యే పంట అంటే తక్కువ రిస్క్ ఉన్న పంట అని కాదు. వరికి ప్రత్యామ్నాయంగా మరో ఒక్క పంటను నిలబెట్టడం కూడా సరైన పరిష్కారం కాదు.పత్తిలో పురుగుల బెడద.. ధరల ఒడిదుడుకులు. మిర్చిలో అధిక పెట్టుబడి.. మార్కెట్ రిస్క్. కొన్ని పప్పు, చిరుధాన్య పంటల్లో కొనుగోలు వ్యవస్థ బలహీనంగా ఉండొచ్చు.అందుకే ఒక పంటకు ప్రత్యామ్నాయం మరో పంట కాదు.. పంటల వైవిధ్యమే అసలు రక్షణ.వర్షం ఎంత కాదు.. ఎప్పుడు వర్షపాతం మొత్తం ఎంత అన్నదే కాదు.. పంటకు అవసరమైన సమయంలో వర్షం పడిందా అన్నదే ముఖ్యం.విత్తే సమయంలో తేమ లేకపోయినా నష్టమే. మొలక దశలో వర్షాభావం వచ్చినా నష్టమే. పూత దశలో నీటి కొరత వచ్చినా దిగుబడి తగ్గుతుంది. మరోవైపు కోత సమయంలో కురిసే భారీ వర్షం పంటను దెబ్బతీయొచ్చు.అందుకే వాతావరణ సమాచారం కేవలం వర్షం పడుతుంది' అనే హెచ్చరికగా ఉండకూడదు.ఈ సమయంలో విత్తండి.. ఈ దశలో వర్షాభావం ఉండొచ్చు.. నీటి పొదుపు కోసం ఈ చర్య తీసుకోండి' అనే క్షేత్రస్థాయి సలహాగా మారాలి.రైతు మారాలి వ్యవస్థ కూడారైతు కూడా మారాల్సిందే. నీటి లభ్యతను బట్టి పంటను ఎంచుకోవాలి. పంటల వైవిధ్యం పాటించాలి. సాగు ఖర్చును తగ్గించుకోవాలి. మార్కెట్‌ను ముందుగానే తెలుసుకోవాలి.కానీ రైతు మారడానికి అవసరమైన వాతావరణాన్ని ఎవరు కల్పించాలి నాణ్యమైన విత్తనం.. శాస్త్రీయ సాగు సలహా.. క్షేత్రస్థాయి సాంకేతిక సేవలు.. మార్కెట్.. నిల్వ సదుపాయాలు..



ధర రక్షణ.. పంట బీమా..ఇవన్నీ లేకుండా మార్పు బాధ్యతను రైతుపైనే వేయడం ఎలా న్యాయంవ్యవసాయ విధానాల కొలమానం మారాలిఇకపై వ్యవసాయ విజయాన్ని కేవలం సాగు విస్తీర్ణంతో కొలవడం ఆపాలి.ఎకరాకు రైతు ఆదాయం ఎంత ఎంత నీరు ఆదా అయింది?పెట్టుబడి ఎంత తగ్గింది?మార్కెట్ భరోసా ఎంత పెరిగింది?రైతు రిస్క్ ఎంత తగ్గింది?ఇవే పంట మార్పు విజయానికి కొలమానాలు కావాలి.నీరు ఆదా చేశామని చెప్పుకుంటూ రైతు ఆదాయం తగ్గితే.. ఆ పంట మార్పు నిజంగా విజయవంతమైనట్ట తప్పు రైతుదా.. వ్యవస్థదా రైతు మారాలి. అవును.. మారాలి. కానీ రైతును మాత్రమే మార్చాలని చూడకూడదు.వరి సాగుకు భరోసా ఇచ్చిన వ్యవస్థ.. ప్రత్యామ్నాయ పంటలకు కూడా అదే స్థాయి భరోసా ఇవ్వాలి.విత్తనం నుంచి సాగు వరకు.. సాగు నుంచి మార్కెట్ వరకు.. మార్కెట్ నుంచి ధర వరకు.. ధర నుంచి బీమా వరకు.. రైతు వెంట వ్యవస్థ నడవాలి.'వరి వద్దు' అని చెప్పడం చాలా సులభం.కానీ 'మరి ఏ పంట? ఎంత పెట్టుబడి? ఎంత ఆదాయం? ఎక్కడ అమ్మాలి? ధర పడిపోతే ఏం చేయాలి' అనే రైతు ప్రశ్నలకు సమాధానం చెప్పడం అసలైన విధానం.ఎందుకంటే రైతు పొలంలో కేవలం పంటను మాత్రమే పండించడు. తన కుటుంబ భవిష్యత్తును పండిస్తాడు.వర్షాల అనిశ్చితి భవిష్యత్తుకు హెచ్చరిక. నీటి కొరత పంటల మార్పును తప్పనిసరి చేయవచ్చు. కానీ ఆ మార్పు పేరుతో రైతు ఆదాయాన్ని పణంగా పెట్టకూడదు.రైతును మార్చే ముందు వ్యవస్థ మారాలి.వరి తగ్గించే ముందు ప్రత్యామ్నాయ పంటకు భరోసా పెంచాలి.పంట మార్పు కోరే ముందు మార్కెట్ సిద్ధం చేయాలి.'వరి వద్దు' అనడం విధానం కాదు.'మరి ఏ పంట? ఎంత ఆదాయం? ఎక్కడ అమ్మాలి?' అనే ప్రశ్నలకు సమాధానం చెప్పడమే విధానం.అప్పుడే పంట మార్పు ప్రభుత్వ ఆదేశంగా కాకుండా.. రైతు నమ్మకంతో తీసుకునే నిర్ణయంగా మారుతుంది. అప్పుడే వాతావరణ మార్పుల మధ్య కూడా రైతు భవిష్యత్తుకు నిజమైన భరోసా లభిస్తుంది.

**జి. అజయ్ కుమార్వ్యవసాయ నిపుణులు**

# కదిరిలో జైల్ భరో కార్యక్రమం విజయవంతం

▪ కార్మికులకు కనీస గౌరవ వేతనం ప్రభుత్వాలు అందించాలి ▪ ర్యాలీలో పాల్గొన్న సిపిఎం అనుబంధ సంఘాల నాయకులు



**కదిరి, ఆగస్టు 10 మనంన్యూస్:** రైతులకు మద్దతు ధర చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 31వేల రూపాయలు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పనులు కల్పించి, పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసా గించాలని, కదిరి పట్టణంలో అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, కదిరి, నల్లచెరువు, తనకల్లు మండలాలలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, కదిరి పట్టణంలో బీడీ కార్మికు లకు ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఏపీ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వంద లాది మంది రైతులు, కార్మికులు సోమవారం కదిరి ఆర్ అండ్ బి బంగ్లా నుండి కాలేజీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా ఇందిరాగాంధీ సర్కిల్ చేరుకొని రాస్తారోకో చేపట్టారు. పోలీసులు అక్కడికి చేరుకొని నాయకులను బల వంతంగా అరెస్టుచేయడంతోఅక్రమ అరెస్టులను ఆపాలంటూ రైతులు, కార్మికులు ర్యాలీగా పోలీస్ స్టేషన్ కు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షులు శివన్న మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన కుట్టిండే ఉద్యమ స్ఫూర్తితో చేపట్టిన జైల్ భరో విజయవం తమైంద న్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళనలను పోలీసులతో అణిచివేయాలని చూస్తోందని విమ ర్శించారు.అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పం దాన్ని రద్దుచేసి మనదేశ వ్యవసాయ రంగాన్ని కాపా డాలన్నారు. పెరుగుతున్న ధరలను బట్టి అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 31 వేల రూపాయలు ఇవ్వాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు నాయ కులు సాంబ, బాబ్ జాన్, ముస్తాక్,శివ ,సుజాత,లక్ష్మీదేవి, భాగ్యమ్మ, రాజేశ్వరి రైతు సంఘం నాయకులు శివన్న, శ్రీరాములు, శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగిరెడ్డి, సీపీఎం నాయకులు జగన్మోహన్,రామ్మోహన్,ఫాజిల్ కెవిపి ఎస్నాయకులు నారాయణ, కృష్ణా నాయక్, రమేష్, అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం నాయకురాళ్లు శాంతిభాయి, జయశ్రీ, లక్ష్మీబాయి, హేమవతి ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్ కుమార్, హర్ష, అంజి తదితరులు పాల్గొన్నారు.






# ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం.. ప్రతి హృదయంలో దేశభక్తి..

**-హర్ ఘర్ తిరంగా--2026కు శ్రీ సత్యసాయి జిల్లాలో ఘన శ్రీకారం**
**ఆగస్టు 9 నుంచి 17 వరకు జాతీయ స్ఫూర్తితో ప్రత్యేక కార్యక్రమాలు**
**-"వందే మాతరం" 150 ఏళ్ల స్మరణ.. విభజన విషాద స్మరణ దినోత్సవం**

**పుట్టపర్తి, ఆగస్టు 10 మనం న్యూస్:** హర్ ఘర్ తిరంగా--2026 ద్వారా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటుదాం.. ప్రతి హృదయంలో జాతీయ ఐక్యతా భావాన్ని నింపుదాం అనే సందేశంతో శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ స్ఫూర్తి కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆగస్టు 9 నుంచి 17వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా--2026 వందే మాతరం 150 సంవత్సరాల స్మరణోత్సవాలు, విభజన విషాద స్మరణ దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.జిల్లా రెవెన్యూ భవన్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, జిల్లా పర్యాటక అధికారి కె.ఎన్. నరసయ్యతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు జాతీయ పతాకాలను చేతబూని దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటారు.

**ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి:** జాతీయ జెండా ప్రతి భారతీయుడి గౌరవానికి, దేశ ఐక్యతకు ప్రతీక అని కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, ఉద్యోగులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.భారత స్వాతంత్ర్యోద్యమంలో కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చిన "వందే మాతరం" గీతం 150 సంవత్సరాల స్మరణోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో "వందే మాతరం" అందించిన స్ఫూర్తి, చారిత్రక ప్రాధాన్యతను ప్రజలకు వివరించనున్నారు.
దేశ విభజన సమయంలో చోటుచేసుకున్న విషాద ఘటనలను స్మరించుకునేందుకు పార్టీషన్ హారర్స్ రెమెంబ్రాన్స్ డే కార్యక్రమాలను




నిర్వహిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలు ఎదుర్కొన్న ప్రాణనష్టం, నిరాశ్రయత్వం, కుటుంబాల విఛిన్నత వంటి ఘటనలను స్మరించుకుంటూ భవిష్యత్ తరాలకు శాంతి, సోదరభావం, జాతీయ ఐక్యత విలువలను తెలియజేయడమే కార్యక్రమం ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.హర్ ఘర్ తిరంగా--2026, వందే మాతరం--150 సంవత్సరాల స్మరణోత్సవాలు" సందేశాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ఫీ స్టాండ్ కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచింది. కలెక్టర్, డిఆర్ఓ , ఆర్డీవో, జిల్లా పర్యాటక అధికారి, ఇతర అధికారులు జాతీయ పతాకాలను చేతబూని సెల్ఫీ స్టాండ్ వద్ద సమూహంగా ఫొటోలు దిగారు.ఆగస్టు 9 నుంచి 17 వరకు జరిగే కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని అధికారులు కోరారు. సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా "హర్ ఘర్ తిరంగా--2026" సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేసి జాతీయ స్ఫూర్తిని పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెడబల్లిలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం

**– పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**నంబుల పూలకుంట ఆగస్టు 10 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా నంబుల పూలకుంట మండలం పెడబల్లి గ్రామంలో నిర్వహించిన డోర్ టు డోర్ -- ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ కందికుంట పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకున్న ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సమర్థ నాయకత్వంతో రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాలు సమన్వయంతో కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. డీఎస్సీపై దుష్ప్రచారం చేయడం సరికాదు : డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఆ గ్రామ ప్రజలు సంబంధిత అధికారులు మొదలైన వారు పాల్గొన్నారు.

# ఒకేషనల్ కోర్సుకు అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

**కుందుర్పి ఆగస్టు 10 మనం న్యూస్ :** కుందుర్పిలో స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఒకేషనల్ కోర్సులు, ఎం ఎల్ టి, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, సి ఎస్ ఇ, కంప్యూటర్ సైన్స్ కోర్సులు మంజూరయ్యాయని స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ,ఎన్, మమత సోమవారం ఈ మేరకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పై తెలిపిన పలు కోర్సులలో విద్యార్థులకు విద్య బోధించడానికి అతిథి అధ్యాపకులుగా పని చేయుటకు అర్హతలు కలిగిన వారు ఈనెల 12న సాయంత్రం 4 గంటల లోపు స్థానిక కళాశాలలో వారి



బయోడేటాను సమర్పించాలని ఆమె కోరారు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించబడవని తెలిపారు. ఎం ఎల్ టి కోర్సులో బోధించడానికి కావలసిన అర్హతలు. ఎమ్మెస్సీ బయో కెమిస్ట్రీ, ఎంఎస్సీ మైక్రో బయాలజీ, ఎం బి బి ఎస్, బీ,ఫార్మసీ వారు మరియు సిఎస్ ఇ బోధించడానికి కావలసిన అర్హతలు బీటెక్ కంప్యూటర్స్, ఎంసీఏ, ఎమ్మెస్సీ కంప్యూటర్స్, తస్సమానమైన అర్హతలు కలిగిన వారు దరఖాస్తును చేయడానికి అర్హులన్నారు. ఈనెల 14న ఉదయం 10 గంటలకు త్రీ మెన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూలును నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు.

# రాష్ట్రంలోనే ప్రథమంగా ఏ ఐ సిటిజన్ గ్రీవెన్స్ కియో ఎస్ కే ప్రారంభం

**– ప్రజల సమస్యలు నేరుగా ఎమ్మెల్యే దృష్టికి**
**–కదిరిలో సరికొత్త ప్రజా పాలనకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శ్రీకారం**

**కదిరి రూరల్ ఆగస్టు 10 మనం న్యూస్:** రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నూతన టెక్నాలజీతో ఏఐ సిటిజన్ గ్రీవెన్స్ కియో ఎస్ కే ను సోమవారం కదిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు జరిగేలా ఈ వినూత్న సాంకేతిక విధానాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ ఏ ఐ సిటిజన్ గ్రీవెన్స్ క్యూఎస్కే ద్వారా
ప్రజలు తమ సమస్యలను వాయిస్ రూపంలో నేరుగా నమోదు చేయవచ్చుఅని. ప్రజలు తెలియజేసిన సమస్యలను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా స్వీకరించి, ఇప్పటికే కదిరి నియోజకవర్గంలో అమలు చేస్తున్న వాయిస్ ఆఫ్ సిటిజన్ వ్యవస్థతో అనుసంధానం చేసి, సంబంధిత సమస్యలను గుర్తించి, పరిష్కారం దిశగా వేగంగా చర్యలు తీసుకునేలా ఈ వ్యవస్థను రూపొందించామన్నారు.ప్రజల





వద్దకే ప్రజా పాలన అనే లక్ష్యంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజా సేవకు అనుసంధానం చేస్తూ, రాష్ట్రంలోనే తొలిసారిగా కదిరి నియోజకవర్గంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, తమ సమస్యను నేరుగా వాయిస్ ద్వారా తెలియజేసి, దాని పరిష్కారాన్ని ట్రాక్ చేసే దిశగా ఈ వ్యవస్థను మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు తమ సమస్యలను పరిష్కారం చేయడానికి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ మున్సిపల్ కార్యాలయం పోలీస్ స్టేషన్ తదితర ప్రాంతాలలో ఈ వ్యవస్థను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో సాంకేతికతను వినియోగిస్తూ పారదర్శకమైన, వేగవంతమైన, ప్రజలకు మరింత చేరువైన పాలన అందించడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తున్నామని ఆయన తెలిపారు.కదిరి నుంచి రాష్ట్రానికి సరికొత్త ప్రజా పాలనకు సాంకేతిక బాట వేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ టిడిపి నాయకులు కేఎస్ బహుద్దిన్ మాజీ కౌన్సిలర్లు ఎస్ బి శ్రీనివాసులు హనుమంతు సచివాలయ సిబ్బంది వీఆర్వో అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు అండగా వైఎస్సార్‌సీపీ భారీ ర్యాలీ

**–పుట్టపర్తిలో కదం తొక్కిన నిరుద్యోగులు.. వైఎస్సార్‌సీపీ శ్రేణులు**
**–డీఎస్సీ అక్రమాలపై బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామా చేయాలి**
**– వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ అబ్జర్వర్ ఆర్. రమేష్ రెడ్డి**

**పుట్టపర్తి, ఆగస్టు 10 మనం న్యూస్ :** డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని, నియామకాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ పుట్టపర్తిలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ఇచ్చిన పిలుపులో భాగంగా మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని, నియామకాల్లో జరిగిన అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలని నినాదాలు చేస్తూ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగారు.

**డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ అబ్జర్వర్ ఆర్. రమేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీఎస్సీ అభ్యర్థులు ఎంతోకాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడటం సరికాదన్నారు.డీఎస్సీ నియామకాలపై అభ్యర్థుల్లో ఉన్న




అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు, అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డీఎస్సీ వ్యవహారంలో విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యత వహించి పదవికి రాజీనామా చేయాలని రమేష్ రెడ్డి డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ వారి తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.డీఎస్సీ అభ్యర్థుల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పారదర్శకంగా నియామక ప్రక్రియను నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులకు తమ పార్టీ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు.

## గుత్తి టౌన్ కన్వీనర్‌గా అలివేలు ధరణి కుమార్



– జాయింట్ కన్వీనర్‌గా మిద్దె ఓబులేష్ నియామకం.

**గుత్తి ఆగస్టు 10 ( మనం న్యూస్ ):** మెగా యూత్ ఫోర్స్ అనంతపురం జిల్లా కమిటీ సమావేశంలో గుత్తి టౌన్‌కు నూతన కమిటీని నియమించారు. గుత్తి టౌన్ కన్వీనర్‌గా అలివేలు ధరణి కుమార్‌ను, జాయింట్ కన్వీనర్‌గా మిద్దె ఓబులేష్‌ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారికి సంబంధించిన అపాయింట్‌మెంట్ లెటర్లను మెగా యూత్ ఫోర్స్ అనంతపురం జిల్లా కన్వీనర్ ఇమామ్ హుస్సేన్, జాయింట్ కన్వీనర్ బోయగడ్డ బ్రహ్మయ్య అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అలివేలు ధరణి కుమార్, మిద్దె ఓబులేష్‌లకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. మెగా యూత్ ఫోర్స్‌ను గుత్తి పట్టణంలో మరింత బలోపేతం చేస్తూ, యువతను ఏకం చేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## శింగనమలలో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి



ఎంఆర్వోకు వినతిపత్రం అందజేసిన బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి

**శింగనమల, ఆగస్టు 10: మనం న్యూస్ :** మండల హెడ్‌క్వార్టర్స్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, కాలనీలు మరియు నివాస ప్రాంతాల్లో తీవ్రంగా నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ శింగనమల మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి శింగనమల ఎంఆర్వో కార్యాలయంలో తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మన ఓబిరెడ్డి మాట్లాడుతూ శింగనమల మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు సక్రమంగా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మండల హెడ్‌క్వార్టర్స్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తాగునీరు ప్రతి కుటుంబానికి అత్యవసరమైన ప్రాథమిక అవసరమని, ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ నోటీస్ అవస్థలు



**నార్పల ఆగస్టు 10 మనం న్యూస్ :** సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా బిఎల్వోలు అందించిన నోటీసు అర్థం కాక ప్రజలు అవస్థలు పడుతున్నారు. నోటీసు అందుకున్న ప్రజలు మండల తాసిల్దార్ కార్యాలయం నకు, మండల పరిషత్ కార్యాలయానికి పరుగులు తీశారు. ఎంపీడీవో కార్యాలయం మరియు మండల తాసిల్దార్ కార్యాలయం సోమవారం రోజున నోటీసు అందుకున్న ప్రజలతో నిండిపోయింది. నోటీసు తమకు ఎందుకు ఇచ్చారో తమ ఓటరు జాబితాలో తమ పేరు పొరపాటు జరిగిందో తెలియక తికమక పడ్డారు. ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా ఉన్న కూడా నోటీసు ఎందుకు ఇచ్చారని వారు ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల సంఘం చేపట్టిన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం అర్థం కాక ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

## ఆలయ అన్న ప్రసాదానికి 5 లక్షల విరాళం

**కదిరి రూరల్ ఆగస్టు 10 మనం న్యూస్:** పట్టణంలో వెలిసిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి సోమవారం కడప కు చెందిన కే నరహరిరావు ఆలయంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి వెండిదండి శ్రీనివాస్ రెడ్డికి 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ జిల్లా కడపకు చెందిన కే. నరహరి రావు, వారి తల్లి కే.వి. కమలమ్మ తండ్రి కే.వి. అప్పు రావు వీరి జ్ఞాపకార్థం అన్నప్రసాదమునకు రూ.5, లక్షల చెక్కును విరాళముగా అందజేసి నట్లు ఆయన తెలిపారు.



## వినాయక చవితి ఉత్సవాలపై పట్టణ శాంతి కమిటీ సమావేశం

– ఉత్సవాలు ప్రశాంతంగా, సౌహార్ద వాతావరణంలో నిర్వహించాలి
– నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, ఆగస్టు10 మనంన్యూస్:** కదిరి పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు ఈనెల 14న ప్రారంభం కానున్న నేపథ్యంలో కదిరి పట్టణ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో, శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వినాయక నిమజ్జనం నిర్వహణకు సంబంధించి గణేష్ మండపాల నిర్వాహకులతో మరోసారి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ఎన్ని రోజుల్లో పూర్తి చేయాలనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో కళావతి , డీఎస్పీ శివనారాయణ స్వామి, అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, రూరల్ అప్‌గ్రేడ్ సీఐ నిరంజన్ రెడ్డి, ఎమ్మార్వో రెడ్డి శేఖర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ తదితర అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. కదిరి పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావంతో విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

## భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి నిర్మాణ పనులు చేపట్టాలి

– జనసేన పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్



**కదిరి రూరల్ ఆగస్టు 10 మనం న్యూస్:** పట్టణంలో వెలిసిన శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనులను భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ సోమవారం ఆలయ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది మంది హిందువుల మనోభావాలను విశ్వాసాలను పరిగణలోకి తీసుకోకుండా శ్రీ వారి గర్భాలయ పునః నిర్మాణ పనులు చెయ్యడం సబబు కాదని. ఈ మధ్య కాలంలో శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా శ్రీ వారి గర్భాలయాన్ని పునః నిర్మాణం లేదా నూతన గర్భాలయం పనులు చేస్తారని దానికి అనుగుణంగా ప్రసాదం స్కీమ్ పేరుతో గర్భాలయం గురించి కొద్దిమంది అనుభవం లేని స్థపతుల అనాలోచిత మాటల వల్ల శ్రీ వారి భక్తుల్లో , హిందూ ధార్మిక సంస్థల్లో , పట్టణ ప్రముఖుల్లో ఒక ఆందోళన వ్యక్తం అవుతోందని, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు గర్భాలయం జోలికి వెళ్లకుండా భక్తుల మనోభిప్రాయాలకు భంగం కలగకుండా శ్రీ వారి ఆలయం చుట్టూ అభివృద్ధి పనులు చేపట్టాలని అంతే కాకుండా శ్రీ వారి భక్తులు పరమ పవిత్రంగా భావించే భృగుతీర్థం కోనేరు పనులు నత్తనడకన సాగుతున్నాయని, అలాగే అక్కడ ఉబికి వస్తున్న మురికినీరు ఇప్పటికి అలానే వస్తుండడాన్ని ఆపించి పనులు తొందరగా పూర్తి చెయ్యాలని ఆయన తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ అధికారులు భక్తుల నుంచి వచ్చే ఆదాయం మీద కాకుండా భక్తి విశ్వాసాలకు ఆలయాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నమని ,శ్రీ వారి గర్భాలయం నుంచి పునః నిర్మాణ పనులు చెయ్యడానికి ఏ ఒక్కరూ ఒప్పుకోరనీ ,అందుకు ప్రధాన కారణం శ్రీ కృష్ణ దేవరాయల కాలం నాటి రాతి కట్టడాలు ఒక పటిష్టమైన ఇంటెలిలాక్ సిస్టం ద్వారా ఆలయాలను నిర్మించడం జరిగిందని చరిత్రకారులు చెప్పున్నారు. అందుకు నిదర్శనం శ్రీ లేపాక్షి వీర భద్ర స్వామి ఆలయం నేటికీ ఆ గుడి ఒక స్తంభంపై ఆధారపడి ఉందంటే ఆశ్చర్యం కలుగుతోందన్నారు. శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కూడా హరి హర బుక్క రాయల పరిపాలనలో శతాబ్దాల కాలం నాటి రాతి కట్టడం.పునః నిర్మాణం పేరుతో శ్రీ వారి గర్భాలయాన్ని పునః నిర్మాణం చేస్తే ఏదైనా అనుకోని విపత్తు సంభవించే అవకాశం ఉంటుందనీ ,అందుకు ఉదాహరణ శ్రీ వారి భృగుతీర్థం పనుల వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా వరదలు వచ్చి కదిరి మొత్తం అష్టదిగ్బంధం అయ్యింది.ఇప్పుడు అభివృధి పేరుతో శ్రీ వారి మూలవిరాట్ ను కదిలిస్తే జరిగే అనర్థాలకు పూర్తి బాధ్యత ఆలయ అధికారులు , అర్చకులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. శ్రీ వారి గర్భాలయ పునః నిర్మాణ పనులు పూర్తిగా విరమించుకోవాలని కోట్లాది మంది భక్తుల భక్తి విశ్వాసాలకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఆధారపడి ఆలయ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి తెలియజేశారు. ఆలయ ఉప కమిషనర్ , కార్య నిర్వహణ అధికారి మాట్లాడుతూ భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని శ్రీ వారి గర్భాలయంలో ఎటువంటి పునః నిర్మాణ పనులు చేపట్టబోమని అందుకు సంబంధించి భక్తుల్లో నెలకొని ఉన్న సందేహాలను నివృత్తి చెయ్యడం కోసం పత్రికా ప్రకటన ద్వారా భక్తుల మధ్య నెలకొని ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ శ్రీ వారి గర్భాలయం పునః నిర్మాణం పనులు చేపడ్డం లేదని తెలియజేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కాయల చలపతి , పట్టణ ఉపాధ్యక్షులు కుటాల లక్ష్మణ, పట్టణ కమిటీ సభ్యులు అంజిబాబు,జయశ్రీ, చక్రధర్ బాబు , రామ్మోహన్ , హరీష్ వాల్మీకి , హరిబాబు,గంగరాజు, ఇర్ఫాన్,రాజశేఖర్ , మునిగోపాల్ , రాజేంద్ర ప్రసాద్,మిథున్ చక్రవర్తి, సోమశేఖర్,మేకలచెర్వు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలి



**గుంతకల్, ఆగస్టు 10: (మనంన్యూస్):** పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి. రాజేష్ మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు భవన నిర్మాణ అనుమతులు, అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రం, పారిశుద్ధ్య ధ్రువపత్రం వంటి అవసరమైన అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల భద్రతకు సరైన చర్యలు తీసుకోకుండా, తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాల నిర్వహణలో నిబంధనల ఉల్లంఘనలపై పలుమార్లు మండల విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని రాజేష్ పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా తక్షణమే స్పందించాలని కోరారు. గుంతకల్ పట్టణంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాశాఖ, మున్సిపల్ అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించాలని, ప్రతి పాఠశాలకు అవసరమైన అనుమతులు, ధ్రువపత్రాలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకుని, అవసరమైతే వాటిని సీజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గుంతకల్ పట్టణ ప్రధాన కార్యదర్శి తలారి సాయి, నాయకులు అజయ్, సృజన్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

# కరావులపల్లి తండా వద్దే డైవర్షన్ ఇవ్వాలి

**–డైవర్షన్‌తో 4--6 కి.మీ. అదనపు ప్రయాణం...**
**గిరిజనుల ఇబ్బందులకు తక్షణ పరిష్కారం చూపాలి**
**–జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు చేపట్టాలి**
**–ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున విజయవాడలో ఎన్‌హెచ్ఏఐ అధికారులకు వినతిపత్రం**
**–అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. చెక్రే నాయక్ డిమాండ్**

**గోరంట్ల, ఆగస్టు 10, మనం న్యూస్:** గోరంట్ల మండలంలోని కరావులపల్లి తండా ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. చెక్రే నాయక్ జాతీయ రహదారుల అధికారులను కోరారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివారం విజయవాడలో సంబంధిత జాతీయ రహదారుల అధికారులను కలిసి తండా ప్రజల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ సంజీవ్ రాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిడ్డయ్యలను కలిసి సమస్యలను వివరించారు.

**తండాకు దూరమైన డైవర్షన్‌తో ఇబ్బందులు:** కొడికొండ చెక్‌పోస్ట్ (కోడూరు తోపు) నుంచి విజయవాడ వైపు వెళ్లే జాతీయ రహదారి మార్గంలో ప్రస్తుతం మందలపల్లి వద్ద కరావులపల్లి తండాకు సుమారు రెండు కిలోమీటర్ల ముందే డైవర్షన్ ఏర్పాటు చేయడంతో తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెక్రే నాయక్ తెలిపారు. ప్రస్తుత డైవర్షన్ కారణంగా గ్రామానికి చేరుకోవడానికి 4 నుంచి 6 కిలోమీటర్ల మేర అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తోందన్నారు. దీంతో సమయం వృథా కావడంతో పాటు రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, కూలీలు, అత్యవసర వైద్యం అవసరమైన రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అంజనేయస్వామి







ఆలయం వద్దే డైవర్షన్ ఏర్పాటు చేయాలిప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కరావులపల్లి తండాలోని అంజనేయస్వామి ఆలయం సమీపంలోనే డైవర్షన్ ఏర్పాటు చేయాలని చెక్రే నాయక్ అధికారులను కోరారు. అక్కడ డైవర్షన్ ఏర్పాటు చేస్తే తండా ప్రజలు అదనపు దూరం ప్రయాణించాల్సిన అవసరం ఉండదని, అదే సమయంలో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా భద్రతా చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. కరావులపల్లి తండా రాయలసీమ ప్రాంతంలోని పెద్ద గిరిజన గ్రామాల్లో ఒకటని, 5 వేలకుపైగా ఎస్టీ జనాభా ఉన్న ఈ తండా ప్రజలు విద్య, వైద్యం, మార్కెట్లు, ఉపాధి, ప్రభుత్వ సేవల కోసం ప్రధాన రహదారిపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో డైవర్షన్‌ను తండా ప్రజలకు అనుకూలంగా మార్చడం అత్యవసరమన్నారు. జాతీయ రహదారికి సమీపంలో ఉన్న కరావులపల్లి తండాకు స్పష్టమైన సైన్‌బోర్డు లేకపోవడం మరో సమస్యగా మారిందని బంజారా సేవా సంఘం నాయకులు తెలిపారు. గ్రామానికి వెళ్లే మార్గాన్ని గుర్తించడంలో స్థానికులు, విద్యార్థులు, ఇతర ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంటోందన్నారు.తండా మార్గాన్ని దూరం నుంచే స్పష్టంగా గుర్తించే విధంగా రిఫ్లెక్టివ్ సైన్‌బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.కరావులపల్లి తండా వద్ద జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు తక్షణమే అవసరమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన సూచికలు, హెచ్చరిక బోర్డులు, ఇతర భద్రతా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లోని వివిధ తండాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా అఖిల భారత బంజారా సేవా సంఘం నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తండాల్లో రహదారులు, తాగునీరు, వైద్య సేవలు తదితర మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు. తండాల ప్రజల సమస్యలను అధికారులు సానుకూలంగా విన్నారని సంఘం నాయకులు తెలిపారు. కరావులపల్లి తండా వద్ద డైవర్షన్, రహదారి భద్రత, సైన్‌బోర్డు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అవసరమైతే రాజ్యాంగబద్ధమైన ఉన్నత సంస్థల దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లాల్సి వస్తుందని చెక్రే నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర అధ్యక్షుడు బి. చెక్రే నాయక్‌తో పాటు జిల్లా అధ్యక్షుడు ఎస్. బాలాజీ నాయక్, వైస్ ప్రెసిడెంట్ తార చంద్ర నాయక్, జాయింట్ సెక్రటరీ పెద్దబాబు నాయక్, జిల్లా కార్యదర్శి దేగవత్ రవీంద్ర నాయక్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

**– బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా**
**– లోకేష్ రాజీనామా చేయాలి.**
**– వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.**



**గుత్తి ఆగస్టు 10 ( మనం న్యూస్ ):** డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, డీఎస్సీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గుత్తిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై. వెంకట్రామిరెడ్డి ఆదేశానుసారం పార్టీ పిలుపు మేరకు ఆగస్టు 6, 7, 8 తేదీల్లో గుంతకల్ నియోజకవర్గ కేంద్రంలో డీఎస్సీ అవినీతి, అక్రమాలకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని, నియామకాల్లో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని నాయకులు డిమాండ్ చేశారు. దీని కొనసాగింపుగా సోమవారం గుత్తి పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, విద్యార్థి సంఘాల నాయకులు, యువజన విభాగం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆర్‌బీ బంగ్లా నుంచి ప్రారంభమైన ర్యాలీ సత్రం మిట్ట, అంబేద్కర్ విగ్రహం, గాంధీ చౌక్, కేపీఎస్ థియేటర్ సర్కిల్ మీదుగా తిరిగి ఆర్‌బీ బంగ్లా వద్దకు చేరుకుంది. ర్యాలీ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని, డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. డీఎస్సీలో అర్హత సాధించిన అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి బాధిత అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోన మురళీధర్ రెడ్డి, గుత్తి పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ పట్టణ కన్వీనర్ హుస్సేన్ పీరా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్లు వరదరాజులు రమణ వాల్మీకి శివ, గుత్తి పట్టణ కన్వీనర్ గోపీనాథ్ రెడ్డి, జిల్లా నాయకుడు రంగారెడ్డి, యువ నాయకుడు షఫీ, మహిళా నాయకురాల్లో చంద్రగిరి రాధా యాదవ్, డాక్టర్ శాంతి ప్రియ,తో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల స్థాయి పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# 15 రోజులకోసారి నీరొస్తే ఎలా..

**– ఖాళీ బిందెలతో ఎంపీడీవో కార్యాలయం ఎదుట మహిళల ధర్నా**



**నల్లచెరువు, ఆగస్టు 10 మనం న్యూస్:** మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు, అంబేడ్కర్ కాలనీ, కమ్మర వీధి తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.15 రోజులకు ఒకసారి కూడా నీరు సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఖాళీ బిందెలతో స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు.నీటి కోసం బిందెలు పట్టుకుని దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని మహిళలు వాపోయారు. తాగునీటితో పాటు వంట, ఇతర ఇంటి అవసరాలకు నీరు అందక ఇబ్బందులుపడుతున్నామని తెలిపారు.నీటి కోసం సమయం కేటాయించాల్సి రావడంతో రోజువారీ పనులకు వెళ్లలేకపోతున్నామని పేర్కొన్నారు. చిన్నారులు, వృద్ధులు ఉన్న ఇళ్లలో సమస్య మరింత తీవ్రంగా ఉందన్నారు.ప్రస్తుతం ఉన్న సమస్యను అధికారులు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీలకు క్రమం తప్పకుండా నీటి సరఫరా చేయాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని కోరారు. అధికారులు స్పందించి తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని మహిళలు డిమాండ్ చేశారు. నిరసన సమయంలో ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఈఓఆర్డి బాబురావు పంచాయతీ,కార్యదర్శి నరేష్ కుమార్ కాలనీవాసులతో మాట్లాడారు.కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యకు త్వరితగతన శాశ్వత పరిష్కారం చూపిస్తామని అధికారులు హామీ ఇచ్చారు అధికారుల హామీతో సంతృప్తి చెందిన కాలనీవాసులు తమ నిరసనలను విరమించి అక్కడి నుంచి వెనుతిరిగారు.

# శింగనమలకు భారీగా తరలిన వైసీపీ శ్రేణులు



**నార్పల ఆగస్టు 10 మనం న్యూస్ :** వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో చేపట్టిన నియోజకవర్గం పుట్లూరు మండలం నుండి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు సోమవారం రోజున భారీగా తరలి వెళ్లాయి. 25 డిఎస్సి లో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ చేపట్టాలని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో పుట్లూరు మండలం కి చెందిన వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు భారీగా తరలి వెళ్లారు.

# జయరాం నాయక్‌కు పెద్దిరెడ్డి ఆప్యాయత పలకరింపు

**– గోరంట్ల డీఎస్సీ నిరసనపై ఆరా.. ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని సూచన**
**–నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి సమష్టి కృషి చేయాలి**
**– మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**గోరంట్ల ఆగస్టు 10 మనం న్యూస్:** "జయరాం నాయక్.. బాగున్నావా" అంటూ మాజీ జెడ్పీటీసీ జయరాం నాయక్‌ను వైఎస్సార్‌సీపీ రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆప్యాయంగా పలకరించారు. గోరంట్ల మండలంలో డీఎస్సీ అక్రమాలపై నిర్వహించిన నిరసన కార్యక్రమం గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. డీఎస్సీ-2025 నియామకాల్లో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ చేపట్టి బాధిత అభ్యర్థులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా తాడిపత్రిలో చేపట్టిన కార్యక్రమానికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అనంతపురం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో మాజీ జెడ్పీటీసీ జయరాం నాయక్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలో ఇటీవల నిర్వహించిన నిరసన కార్యక్రమం, స్థానికంగా పార్టీ చేపడుతున్న కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు. గోరంట్ల నిరసనపై ప్రత్యేకంగా ఆరా జయరాం నాయక్‌ను ఆప్యాయంగా పలకరించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. గోరంట్లలో డీఎస్సీ అక్రమాలపై నిర్వహించిన నిరసన ఎలా సాగింది? కార్యకర్తల స్పందన ఎలా ఉంది? అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు ప్రజా ఉద్యమాలను కొనసాగించాలని, సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. గోరంట్ల మండలంలో పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై స్పందిస్తున్న మాజీ జెడ్పీటీసీ జయరాం నాయక్‌తో పెద్దిరెడ్డి ప్రత్యేకంగా మాట్లాడటం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. స్థానికంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పెద్దిరెడ్డి సూచించారు.



## కారు ఢీకొని నేషనల్ హైవే సైట్ ఇంజనీర్ దుర్మరణం

**-బీహార్ నుంచి ఉద్యోగం కోసం వచ్చిన యువ ఇంజనీర్‌ను కబళించిన రోడ్డు ప్రమాదం**
**-బ్రిడ్జిపై బైక్‌ను ఢీకొన్న కారు.. అక్కడికక్కడే మృతి**



**గోరంట్ల, ఆగస్టు 10 మనం న్యూస్ :** ఉద్యోగ రీత్యా బీహార్ నుంచి గోరంట్లకు వచ్చాడు.. హైవే నిర్మాణ పనుల్లో విధులు నిర్వర్తిస్తూ కుటుంబానికి దూరంగా జీవిస్తున్నాడు.. విధుల్లో భాగంగా బైక్‌పై వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదం అతని ప్రాణాలను బలిగొంది. గ్రీన్‌ఫీల్డ్ హైవే సైట్ ఇంజనీర్ దుర్మరణం పాలైన ఘటన గోరంట్ల మండలంలో సోమవారం చోటుచేసుకుంది. సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు.. బీహార్‌లోని భోగపుర మండలం అగర్‌పూర్ గ్రామానికి చెందిన ప్రశాంత్ కుమార్ పాండే (37) కొంతకాలంగా గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల పర్యవేక్షణ నిమిత్తం గోరంట్ల మండలానికి వచ్చి సైట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. భోజనం చేసి విధులకు వెళ్తుండగా..రోజువారీ విధుల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం భోజనం అనంతరం తన ద్విచక్ర వాహనంపై హైవే పనుల ప్రాంతానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో జీనం వాండ్లపల్లి సమీపంలోని హైవే బ్రిడ్జిపై గోరంట్ల వైపు నుంచి ఒడిసి వైపు వెళ్తున్న కారు అతని ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ప్రశాంత్ కుమార్ పాండే అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు.

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

**– విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి**
**– వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక**



**హిందూపురం మనంన్యూస్ ఆగస్టు 10:** మెగా డీఎస్సీ--2025 పరీక్షల నిర్వహణ, మెరిట్ జాబితాల రూపకల్పన, స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం హిందూపురంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా దీపికమ్మ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో వేలాది మంది నిరుద్యోగ యువత ఎంతో కష్టపడి డీఎస్సీ పరీక్షలకు సిద్ధమై పరీక్షలు రాశారని అన్నారు. అయితే డీఎస్సీ నియామక ప్రక్రియలో మెరిట్‌కు ప్రాధాన్యం ఇవ్వకుండా అనర్హతలకు తావిచ్చే విధంగా వ్యవహరించారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు.ప్రత్యేకంగా స్పోర్ట్స్ కోటాలో సుమారు 400 మందికి ఉద్యోగాలు కల్పించారనే ఆరోపణలపై ప్రభుత్వం సమగ్రంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్నాయని ఆరోపిస్తున్న అవకతవకలపై సీబీఐతో నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని దీపికమ్మ డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేసేలా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం ఈ అంశంపై స్పందించకపోతే దశలవారీగా ఆందోళనలు చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ బైక్ ర్యాలీకి బీఎస్పీ, ఎమ్మెస్ఎఫ్, ఆర్ఎస్సీ నాయకులు మద్దతు ప్రకటించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**డిఎస్సీపై నిరసనగా భారీ బైక్ ర్యాలీలో రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి**

మెగా డిఎస్సీ -- దగా డిఎస్సీ అంటూ కూటమి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం హిందూపురం నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి దీపికవేణురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మరియు మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో పట్టణ వీధులు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు : జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

**-ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి**
**-అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి**



**పుట్టపర్తి, ఆగస్టు 10 మనం న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల నుంచి అందే ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో



సమస్యల పరిష్కారంపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిశీలించి, అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం ఎంతో ముఖ్యమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.331 అర్జీలు.. అధికారులకు ఎండార్స్‌ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం మొత్తం 331 అర్జీలు అందాయి. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేసి, తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కొండయ్య, ఎస్‌డీసీ విజయకుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణమిచ్చిన వీరుడికి ఘన నివాళి

**-అమర జవాన్ మురళీ నాయక్ జయంతి వేడుకలు**
**-కల్లితండా బిడ్డ.. దేశ రక్షణలో అమరుడైన ధీరుడు**
**- టీడీపీ నాయకుల స్మరణ**



**గోరంట్ల, ఆగస్టు 10 మనం న్యూస్:** దేశ సరిహద్దులను కాపాడే క్రమంలో తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమర జవాన్ మురళీ నాయక్‌ను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మాతృభూమి రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడి జయంతి సందర్భంగా ఆయన దేశ సేవను గుర్తుచేసుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన అమర జవాన్ మురళీ నాయక్ జయంతి వేడుకలను గోరంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరుడి త్యాగం.. తరాలకు స్ఫూర్తి అని, దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలను అర్పించిన మురళీ నాయక్ త్యాగాన్ని నాయకులు కొనియాడారు. సొంత ప్రాంతానికి, కుటుంబానికి దూరంగా ఉండి దేశ భద్రత కోసం అహర్నిశలు విధులు నిర్వహించే సైనికుల త్యాగం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. కల్లితండా నుంచి భారత సైన్యంలోకి వెళ్లి మాతృభూమి కోసం అమరుడైన మురళీ నాయక్ జీవితం దేశభక్తికి ప్రతీకగా నిలిచిందని, ఆయన ఆశయాలు, త్యాగ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. అమరుడి జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలుపుదాం. మురళీ నాయక్ వంటి వీరుల త్యాగాల వల్లే దేశ ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని నాయకులు అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్ల సేవలను తరతరాలకు గుర్తుండేలా చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, వానవోలు సింగిల్ విండో అధ్యక్షులు రమణ, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు. రంగనాథం, వెంకట్రామ్ నాయక్, శ్రీనివాసులు, శ్రీరాములు, రామకృష్ణ, గంగిరెడ్డి, స్టోర్ డీలర్లు రమేష్, రామాంజినరెడ్డి, వెంకటరెడ్డి, రఘు, రామాంజి, సద్దాం, నూర్ మహమ్మద్, భరత్ కుమార్, శ్రీశైలం, శ్రీనివాసులు, విశ్వనాథ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమర జవాన్‌కు ఘన నివాళులు అర్పించారు.

## రాష్ట్రంలోనే ప్రథమంగా ఏ ఐ సిటిజన్ గ్రీవెన్స్ కియో ఎస్ కే ప్రారంభం

**– ప్రజల సమస్యలు నేరుగా ఎమ్మెల్యే దృష్టికి**
**-కదిరిలో సరికొత్త ప్రజా పాలనకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శ్రీకారం**



కదిరి రూరల్ ఆగస్టు 10 మనం న్యూస్: రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నూతన టెక్నాలజీతో ఏఐ సిటిజన్ గ్రీవెన్స్ కి యో ఎస్ కే ను సోమవారం కదిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు జరిగేలా ఈ వినూత్న సాంకేతిక విధానాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ ఏ ఐ సిటిజన్ గ్రీవెన్స్ క్యూఎస్కే ద్వారా

ప్రజలు తమ సమస్యలను వాయిస్ రూపంలో నేరుగా నమోదు చేయవచ్చుఅని. ప్రజలు తెలియజేసిన సమస్యలను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా స్వీకరించి, ఇప్పటికే కదిరి నియోజకవర్గంలో అమలు చేస్తున్న వాయిస్ ఆఫ్ సిటిజన్ వ్యవస్థతో అనుసంధానం చేసి, సంబంధిత సమస్యలను గుర్తించి, పరిష్కారం దిశగా వేగంగా చర్యలు తీసుకునేలా ఈ వ్యవస్థను రూపొందించామన్నారు.

ప్రజల వద్దకే ప్రజా పాలన అనే లక్ష్యంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజా సేవకు అనుసంధానం చేస్తూ, రాష్ట్రంలోనే తొలిసారిగా కదిరి నియోజకవర్గంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, తమ సమస్యను నేరుగా వాయిస్ ద్వారా తెలియజేసి, దాని పరిష్కారాన్ని ట్రాక్ చేసే దిశగా ఈ వ్యవస్థను మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు తమ సమస్యలను పరిష్కారం చేయడానికి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ మున్సిపల్ కార్యాలయం పోలీస్ స్టేషన్ తదితర ప్రాంతాలలో ఈ వ్యవస్థను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో సాంకేతికతను వినియోగిస్తూ పారదర్శకమైన, వేగవంతమైన, ప్రజలకు మరింత చేరువైన పాలన



# 2026--27 విద్యా క్యాలెండర్ ఆవిష్కరణ

**-నాణ్యమైన విద్యే లక్ష్యం.. అకడమిక్ క్యాలెండర్‌ను తప్పక అమలు చేయాలి**

**-ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ ఆదేశం**

**పుట్టపర్తి, ఆగస్టు 10 మనం న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యావిషయక క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ సోమవారం రెవెన్యూ భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అకడమిక్ క్యాలెండర్‌ను విధిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలు అందించడంతో పాటు, విద్యా ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.అకడమిక్ క్యాలెండర్‌ను ప్రతి పాఠశాల తప్పక పాటించాలి,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి,విద్యా ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి క్రిష్ణప్ప, జిల్లా సాధారణ పరీక్షల మండలి కార్యదర్శి ఎస్. గోపాల్‌తో పాటు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పెద్దరాళ్లగుట్టపై వెల్లివిరిసిన భక్తి వైభవం

**-ఘనంగా శ్రీ ఏడుగురు అక్కదేవతలకు ప్రత్యేక పూజలు**

**-అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు.. భక్తిశ్రద్ధలతో పూజలు, అన్నదానం**



గోరంట్ల, ఆగస్టు 10 మనం న్యూస్ : కొండపై కొలువైన అమ్మవారి సన్నిధి.. చుట్టూ ఆధ్యాత్మిక వాతావరణం.. భక్తుల నామస్మరణతో మార్మోగిన పెద్దరాళ్లగుట్ట.. ఇలా శ్రీ శ్రీ శ్రీ ఏడుగురు అక్కమ్మగారి ఆలయ పరిసరాలు సోమవారం భక్తిభావంతో పులకించాయి. అమ్మవారిపై ఉన్న అపారమైన విశ్వాసంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోరంట్ల మండల పరిధిలోని వెంకటరమణపల్లి పంచాయతీ శెట్టిచిన్నయ్యపల్లి గ్రామ సమీపంలోని పెద్దరాళ్లగుట్ట వద్ద కొలువైన శ్రీ శ్రీ శ్రీ ఏడుగురు అక్కఆదేవతలకు శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పొదిలి గ్రామస్తులు, అలివేలమ్మ కుటుంబ సభ్యులు అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయానికి భక్తుల రాక ప్రారంభమైంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. అక్కమ్మగారి ఆశీస్సులతో గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.పూజా కార్యక్రమాలతో పెద్దరాళ్లగుట్ట పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అమ్మవారి నామస్మరణతో భక్తుల్లో భక్తి పారవశ్యం నెలకొంది. ప్రత్యేక పూజల అనంతరంబూదిలి గ్రామస్తులు, అలివేలమ్మ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా నిర్వాహకులు తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను మరింత పెంపొందించాయి. దైవభక్తితో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని భక్తులు పేర్కొన్నారు.

# రజా సమస్యల పరిష్కారానికి పీజీర్స్

**- ఆర్డిఓ జివసంత బాబు**

**కళ్యాణదుర్గం ఆగస్టు 10 మనం న్యూస్ :** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం పీజీర్స్ పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జీ. వసంతబాబు, డివిజన్ స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులను స్వీకరించిన ఆర్డీవో, ఆయా సమస్యలను సంబంధిత అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. డివిజన్, మండల స్థాయి అధికారులు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా రీ-సర్వే, జాయింట్ ఎల్‌పీఎం, సర్వే, ఆర్‌ఓఆర్ రికార్డ్ ఆఫ్ రైట్స్)కు సంబంధించిన ఫిర్యాదులు పీజీర్స్ లో వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆయా సమస్యలను సర్వే సిబ్బంది, సంబంధిత తహశీల్దార్లతో సమన్వయం చేసుకుని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆర్డీవో సూచించారు.



# గ్రీవెన్స్‌లో కలెక్టర్ మానవత్వం

**-దివ్యాంగులు, వృద్ధులకు అక్కడికక్కడే సహాయ ఉపకరణాల పంపిణీ**



**పుట్టపర్తి, ఆగస్టు 10 మనం న్యూస్:** పుట్టపర్తిలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మానవత్వం చాటుకున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన దివ్యాంగులు, వృద్ధుల ఇబ్బందులను గమనించిన కలెక్టర్ వెంటనే స్పందించి అవసరమైన సహాయ ఉపకరణాలను అక్కడికక్కడే అందజేశారు.బ్రాహ్మణపల్లికి చెందిన మహమ్మద్ యాసిన్‌కు ఒక వినికిడి యంత్రం అందజేశారు. అలాగే అన్నపూర్ణమ్మ, సుబ్బమ్మ, గంగన్న, వెంకటమ్మ, పాపులమ్మలకు ఐదు వినికిడి యంత్రాలతో పాటు ఐదు చేతి కర్రలను పంపిణీ చేశారు.వృద్ధుల కష్టాలను చూసి చలించిన కలెక్టర్ గ్రీవెన్స్‌కు వచ్చిన వారి సమస్యలను కేవలం వినడంతో సరిపెట్టకుండా, తక్షణమే పరిష్కారం చూపాలన్న ఉద్దేశంతో కలెక్టర్ స్పందించారు. అవసరమైన సహాయ ఉపకరణాలను వెంటనే అందించడంతో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు కలెక్టర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా ఫిర్యాదుల వేదికకు వచ్చే బాధితుల పట్ల కలెక్టర్ చూపుతున్న శ్రద్ధ, మానవతా దృక్పథంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అధికారులు ప్రజల సమస్యలను సానుభూతితో పరిశీలించి తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాల ప్రారంభం

**-విద్యార్థుల భద్రతకు పెద్దపీట.. పాఠశాల ప్రాంగణంపై నిరంతర నిఘా**

**- సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం**

**-డీఈఓ కిష్టప్ప**





**గోరంట్ల, ఆగస్టు 10 మనం న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన, ప్రశాంతమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు చేపడుతున్న చర్యల్లో భాగంగా గోరంట్ల హాస్పిటల్ పరిధిలోని ఎంపీపీ ఎస్ గోరంట్ల హాస్పిటల్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల భద్రతతో పాటు పాఠశాల కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉండేలా సీసీ కెమెరాల ఏర్పాటుకు పాఠశాల యాజమాన్యం, ఎస్ఎంసీ ప్రతినిధులు, స్థానికుల సహకారం అందించారు. సోమవారం నిర్వహించిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా డీఈఓ కిష్టప్ప ముఖ్య అతిథిగా హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా పాఠశాల ప్రాంగణంలో భద్రత మరింత మెరుగుపడటంతో పాటు క్రమశిక్షణ, పర్యవేక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ ప్రతినిధులు, స్థానికులను అభినందించారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. విద్యాసాగర్, మాజీ వార్డు మెంబర్ దేవాంగం నాగరాజు, ఎస్ఎంసీ చైర్మన్ వి. పురుషోత్తం, వైస్ చైర్మన్ డి. షామీర్ సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ డీవైఈఓ కె. జాన్ రెడ్డప్ప, గోరంట్ల మండల ఎంఈఓ-2 కె. గోపాల్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు కె. చాంద్ భాషా, జి. నరసింహులు, ఎన్. రజితమ్మ, ఆర్. నిర్మల, ఎంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ కిష్టప్పను డీవైఈఓ కె. జాన్ రెడ్డప్ప, మండల విద్యాశాఖ అధికారి-2 కె. గోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. విద్యాసాగర్, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# దేశం గర్వించే వీరుడు మురళీనాయక్

**- అలాంటి అమరుడిని దేశానికి అందించిన కుటుంబానికి జాతి రుణపడి ఉంటుంది**

**-మురళీ నాయక్ త్యాగం యువతకు స్ఫూర్తిదాయకం**

**- బీసీవీ రాష్ట్ర అధ్యక్షులు శివరామకృష్ణ**



**పుట్టపర్తి, ఆగస్టు 10 మనం న్యూస్ :** దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరుడైన మురళీ నాయక్ ఒక వ్యక్తి కాదు.. దేశభక్తికి ప్రతీక అని బహుజన చైతన్య వేదిక (బీసీవీ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ అన్నారు. దేశం గర్వించదగ్గ వీరుడిని దేశానికి అందించిన మురళీ నాయక్ కుటుంబానికి యావత్ దేశం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని ఎనుములపల్లి క్రాస్ సమీపంలోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన అగ్నివీర్ మురళీ నాయక్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శివరామకృష్ణ పాల్గొని అమర జవాన్‌కు ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

**త్యాగం ఎప్పటికీ చిరస్మరణీయం:** దేశ భద్రత కోసం మురళీ నాయక్ అందించిన సేవలు, ఆయన చూపిన సాహసం, చేసిన ప్రాణత్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని శివరామకృష్ణ అన్నారు. సరిహద్దుల్లో సైనికులు ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడుతున్నారనే విషయాన్ని మురళీ నాయక్ త్యాగం మరోసారి గుర్తుచేస్తోందని పేర్కొన్నారు.మురళీ నాయక్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆయన త్యాగాన్ని భావితరాలు ఎప్పటికీ గుర్తుంచుకునేలా ఈ విగ్రహం నిలిచిపోతుందని అన్నారు. మురళీనాయక్ జీవితం, ఆయన దేశ సేవ యువతకు ఆదర్శంగా నిలవాలని శివరామకృష్ణ ఆకాంక్షించారు. దేశం ముందు.. వ్యక్తిగత ప్రయోజనాలు తరువాత అనే భావనతో మాతృభూమి కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్రను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మురళీ నాయక్‌ను దేశానికి అందించిన ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల త్యాగం కూడా వెలకట్టలేనిదని శివరామకృష్ణ అన్నారు. ఒక సైనికుడి వెనుక కుటుంబం చేసే త్యాగం ఎంతో గొప్పదని, అలాంటి కుటుంబానికి యావత్ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు

# చలివెందలలో 'ఇంటింటికీ సుపరిపాలన'

**హిందూపురం రూరల్ (మనం న్యూస్) ఆగస్టు 10:** హిందూపురం మండలం చలివెందల పంచాయతీలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా 'ఇంటింటికీ సుపరిపాలన' కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాస్, బాలాజీ, హిందూపురం రూరల్ మండల కన్వీనర్ హెచ్.ఎన్. రాము, మార్కెట్ యార్డు చైర్మన్ అశ్వత్థరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడమే 'ఇంటింటికీ సుపరిపాలన' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, అరుణాచల్ రెడ్డి, హనుమంతరాయుడు, చిన్నారెడ్డి, శివశంకర్ రెడ్డి, ఐటీడీపీ రామంజి, తెలుగు యువత అధ్యక్షుడు రామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడు బాబు, రామకృష్ణారెడ్డి, నారాయణప్ప, నరసింహులు, చాంద్ భాషా, రామచంద్ర, విజయ్ రెడ్డి, నరేష్, రమేష్, కుమార్, సాయి, బూత్ కన్వీనర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజలకు చేరువగా కూటమి పాలన.. ఇంటింటికీ సంక్షేమ పథకాల ప్రచారం



గాండ్లపెంట ఆగస్టు 10 మనం న్యూస్ మండల కేంద్రంలోని గాండ్లపెంట పంచాయతీలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగు దేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ ప్రసాద్, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు రాష్ట్రంలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధోనికొండ ఆనంద్, అక్రమ్, ఫీల్డ్ అసిస్టెంట్ బాబుద్దీన్, ప్రసాద్, చౌడయ్య, ఖాజావలి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెరవలిలో ఘనంగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్-2026

– విజేతలకు గోల్డ్ మెడల్స్ అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ...





శింగనమల ఆగస్టు 10 మనం న్యూస్ : శింగనమల మండలం పెరవలి గ్రామంలో అనంతపురం స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్--2026లో భాగంగా శింగనమల నియోజకవర్గ స్థాయి అండర్--14 ఫైనల్స్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు. ఫైనల్స్‌లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గోల్డ్ మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం సాధించిన విజయాలతో సంతృప్తి చెందకుండా భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని క్రీడాకారులకు సూచించారు. అనంతరం విజేత క్రీడాకారులతో ఎమ్మెల్యే ముచ్చటించి, వారి ప్రతిభను అభినందించారు. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు, కోచ్‌లు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్.. చేతకాకపోతే రాజీనామా చేయాలి

- డీఎస్సీ అక్రమాలపై కళ్యాణదుర్గం ర్యాలీలో తలారి రంగయ్య
- వైఎస్సార్సీపీ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ
- కళ్యాణదుర్గం ఆర్డీవో కి వినతి పత్రం సమర్పించిన వైఎస్సార్సీపీ నాయకులు



కళ్యాణదుర్గం ఆగస్టు 10 మనం న్యూస్: కూటమి ప్రభుత్వంలో డీఎస్సీ పరీక్షల అక్రమాలకు వ్యతిరేకంగా కళ్యాణదుర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య , పార్టీ సీనీ సభ్యులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు హాజరైయ్యారు ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ...కష్టపడి చదివిన నిరుద్యోగుల పొట్టగొట్టి, అర్హత లేని వారికి కొలువులు కట్టబెట్టేలా పెద్ద కుట్ర జరిగిందని మండిపడ్డారు. విద్యాశాఖను నడపడం చేతకాకపోతే మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ ర్యాలీలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# హెచ్ఐవీ...ఎయిడ్స్‌పై విస్తృత ప్రచారం

–ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు
–పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో విస్తృత ప్రచారం
–జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, ఆగస్టు 10 మనం న్యూస్: హెచ్ఐవీ....ఎయిడ్స్, సుఖవ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు రెండు నెలల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు. పుట్టపర్తిలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహనకు సంబంధించిన పోస్టర్లతో పాటు 'ఆరోగ్య దీపిక' ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఎంపిక చేసిన పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో ఇంటింటి ప్రచారం, అవగాహన సమావేశాలు, కళాజాతాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగేఎల్ ఈ డి వ్యాన్ల ద్వారా వీడియో ప్రదర్శనలు ఏర్పాటు చేసి హెచ్ఐవీ/ఎయిడ్స్, సుఖవ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు అపోహలకు దూరంగా ఉండి హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై సరైన సమాచారాన్ని తెలుసుకోవాలని, అవగాహనతోనే వ్యాధుల నియంత్రణ సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

# బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



గాండ్లపెంట ఆగస్టు 10 మనం న్యూస్: మండల పరిధిలోని మలిమీదపల్లి గ్రామంలో సోమవారం సి.ఎఫ్.ఎల్. కౌన్సిలర్ నారాయణ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బీమా పథకాలను సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని సూచించారు. 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల ఖాతాదారులు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు గల ఖాతాదారులు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనలో చేరాలని సూచించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనలో నమోదైన వ్యక్తికి ప్రమాదవశాత్తు మరణం లేదా ప్రమాదంలో శాశ్వత వైకల్యం సంభవించినప్పుడు నిబంధనల మేరకు బీమా ప్రయోజనం అందుతుందని వివరించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో నమోదు చేసుకున్న వ్యక్తి సహజ మరణం పొందినా, నిబంధనల ప్రకారం వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల బీమా మొత్తం అందుతుందని నారాయణ తెలిపారు. తక్కువ మొత్తంలో ప్రీమియంతో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాలను ప్రతి బ్యాంకు ఖాతాదారుడు వినియోగించుకోవాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు ఖాతా వివరాలు, బీమా పథకాల నమోదు స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడంతో పాటు పొదుపు, బీమా, బ్యాంకింగ్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# పాన్ బ్రోకర్లు దగా చేసి కొల్లగొడుతున్న పేదల బంగారం



హిందూపురం ఆగస్టు 10 (మనం న్యూస్) : హిందూపురం పట్టణం నందు ఓ పాన్ బ్రోకర్ వారు పేదల బంగారాన్ని దగా చేసి కొల్లగొడు తున్నారు.తక్షణం చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్పి పార్టీడిమాండ్ చేస్తోంది.హిందూపురం తాహసిల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌లో ఆర్ఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. హిందూపురం మెయిన్ బజార్లో ఉన్న ఓ పాన్ బ్రోకర్ యాజమాన్యం పేదలు, సామాన్యుల ఆర్థిక అవసరాలను గుర్తించి వారి సమస్యల కొరకు అప్పు తీసుకోవడం జరుగుతుంది. ఆ అప్పు చెల్లించేటప్పటికీ తమ వడ్డీ ఆకాశంలో ఉంటోంది. స్లిప్పులో రెండు రూపాయలు వసూళ్లలో లక్షల్లో చూపుతున్నారు. ఇటీవల సూగూరు వెంకటేశులు తండ్రి నర్సింహప్ప అను చేనేత కార్మికుడు చేనేత పని జరగలేనప్పుడు తను 2020 సెప్టెంబరు 19న యేదాదిలో 22 గ్రాముల బంగారు చైన్, ఉంగరం, ఒక బొట్టు మొత్తం మూడు కలిపి 22 గ్రాములు ఉన్నాయి. వాటికి తన దగ్గర కుదువ పెట్టుకొని రూ.50 వేలు అప్పుగా ఇచ్చాడు. దీనికి వడ్డీ రెండు రూపాయలని చెప్పాడు.పరిస్థితులు బాగాలేక మధ్యలో వడ్డీ కట్టడం జరగలేదు. ఇప్పుడు ఆ బంగారును విడిపించుకోవాలని అడగగా 50 వేలుకు వడ్డీ రెండు లక్షల 75 వేసి రూ.3,20,000 కడితే బంగారిస్తాను లేకుంటే లేదని దగా చేస్తున్నాడు.భౌతికంగా ఎక్కడికైనా వెళ్ళు అని బెదిరిస్తున్నాడు. పేదలు చాలా మందికి ఇలా బెదిరింపులతోనే కారు చౌకగా బంగారమును కొట్టేస్తున్నారు. సదరు పాన్ బ్రోకర్ వెనుకన రసీదు లో 11 నెలలు అనేది షాక్‌గా చూపి బంగారు మివ్వకుండా పేదలకు కష్టాలు పెడుతున్నారు.వారి స్లిప్పు ప్రకారము 11 నెలలు ముందుగా ఫోన్ ద్వారానో నోటీసు ద్వారానో తెలియజేయాలి. చదువు రాని వారికి ఈ మాట చెప్పి దగా చేస్తున్నారు.వెంటనే వీరిపై కేసు నమోదు చేసి వెంకటేశు బంగారాన్ని ఇప్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇది కాదు అంటే పై అధికారుల వరకు ఈ సమస్యను తీసుకెళ్లి ఇంకా పాన్ బ్రోకర్ ఎవరికి అన్యాయంకు గురైనవారు కూడా వచ్చి అడిగితే వారందరి సమస్యపై ప్రత్యక్ష పోరాటం చేస్తామని తెలియజేస్తున్నామని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వెంకటేషులు ఎంఎస్ఎఫ్ రవికుమార్ వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కుందుర్పికి చేరిన సిపిఐ ప్రచార జాత...



కుందుర్పి ఆగస్టు 10 మనం న్యూస్: గత ఎన్నికలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో గాలికి వదిలేసారని అనంతపురం జిల్లా, సిపిఐ కార్యదర్శి, పాళ్యం ,నారాయణ స్వామి ధ్వజమెత్తారు. సోమవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా సిపిఐ నేతృత్వంలో సిపిఐ ప్రచార జాత కార్యక్రమం కుందుర్పి మండలానికి చేరింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, రాయదుర్గం కార్యదర్శి, నాగార్జున, కళ్యాణదుర్గం ,నరసింహులు, హరి, వై, గోపాల్, శివలింగప్ప, కళ్యాణదుర్గం, కార్యదర్శి ,ఆంజనేయులు సెట్టూరు కార్యదర్శి,యం, తిమ్మ రాయుడు, బ్రహ్మసముద్రం, కార్యదర్శి, నాగరాజు నాయక్, సిపిఐ నాయకులు, వీరన్న కార్యకర్తలు పాల్గొన్నారు.